ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక -101 | శుక్రవారం 9 జనవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



## రప్పా రప్పా విధానం మనదికాదు

ప్రజల తీర్పుకు అనుగుణంగా సేవలు అందించాలి

సమస్యలను పరిష్కరిస్తూనే..విమర్శలను తిప్పికొట్టాలి


మంత్రులతో లోకేశ్ వెల్లడి

**అమరావతి (తెలుగోడు), జనవరి 8 :**
వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి. అభివృద్ధి-సంక్షేమం సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. వైకాపా కుట్రలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలి. అందరూ ఏకతాటిపైకి వచ్చి అసత్య ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి. ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి. పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలని లోకేశ్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు 2లో

### హల్వా బాగుంది..సిఎం



**గుంటూరు (తెలుగోడు), జనవరి 8 :**
గుంటూరు నగర శివారులో సరస్ ప్రదర్శన – అఖిల భారత డ్వాక్రా బజార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పరిశీలించారు. (మిగతా 2లో)



## చరిత్రహీనులవుతారు

- రాష్ట్ర ప్రజలను తాకట్టు పెడుతున్న ఏపి సిఎం..
- రాయలసీమ లిఫ్టు నెల్లూరు, సీమ జిల్లాలకు సంజీవని..
- భోగాపురం విమానాశ్రయంలో ఏమీ చేయకపోయినా క్రెడిట్ చోరీ..
- 2026లో తొలి విమానం ల్యాండ్ అవుతుందని ఆనాడే చెప్పా..
- మీడియా సమావేశంలో జగన్..

**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 8 :**
రాయలసీమ లిఫ్టు పై ప్రస్తుతం వివాదం జరుగుతున్న వేళ మాజీ సీఎం జగన్ మీడియా సమావేశం ద్వారా సంచలన వ్యాఖ్యలు చేసారు. చంద్రబాబు స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని మండిపడ్డారు. రాయలసీమ లిఫ్టు ఆపించామని సీఎం రేవంత్ అసెంబ్లీలో చెప్పారని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్టు సీమ, నెల్లూరు జిల్లాలకు సంజీవని వంటిదని చెప్పుకొచ్చారు.పోతిరెడ్డిపాడుకు నీళ్లు రావాలంటే శ్రీశైలంలో 881 అడుగుల నీటి మట్టం ఉండాలని చెప్పారు. పోతిరెడ్డి పాడుకు ఏడు వేల క్యూసెక్కులు రావాలంటే 854 అడుగుల ఎత్తులో ఉండాలని వివరించారు. పోతిరెడ్డి పాడు నుంచి రెండు, మూడు సార్లే నీటిని తీసుకున్నామని జగన్ చెప్పారు. 2021 లో ఎన్జీటీ ఆదేశాలు ఇచ్చినా.. అవి అమలు కాలేదని జగన్ చెప్పుకొచ్చారు.చంద్రబాబే దగ్గర ఉండి రాయలసీమ లిఫ్టును లేకుండా చేసారని జగన్ మండిపడ్డారు. ఈ విషయంలో ఉద్యమాలకు సిద్ధమని జగన్ ప్రకటించారు. ఇక.. భోగాపురం విమానాశ్రయంలో ఏం చేయకుండానే చంద్రబాబు క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని (మిగతా 2లో)

## నదీ గర్భంలో రాజధాని

- రివర్ బేసిన్‌లో భవనాలు ఎలా నిర్మిస్తారు..
- కనీస సౌకర్యాలు లేని చోట రాజధానిపై హడావిడి..
- అమరావతిపై జగన్ సంచలన వ్యాఖ్యలు..



**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 8 :**
రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సమయంలో వైఎస్ జగన్ ఈ వ్యాఖ్యలలు చేయడం గమనార్హం. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర (మిగతా 2లో)

## అద్దెబస్సుల సమ్మెబాట

- సంక్రాంతి వేళ అద్దెబస్సుల యజమానులు షాకింగ్ ప్రకటన..
- ఈనెల 12 నుంచి సమ్మె బాట పట్టనున్నట్లు సమాచారం..



**అమరావతి (తెలుగోడు), జనవరి 8 :**
ఆర్టీసీ సంక్రాంతి కోసం పెద్ద సంఖ్యలో ఇప్పటికే స్పెషల్ బస్సులను ప్రకటించింది. ఏపీఎస్ఆర్టీసీ ప్రకటించిన స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీలు సైతం ఉండవని ప్రకటించారు. రూట్లు.. షెడ్యూల్ ఫిక్స్ చేసారు. అయితే, ఇదే సమయంలో షాకింగ్ ప్రక టన వచ్చింది. ఆర్టీసీలోని 2,419 అద్దె బస్సులు ఈ నెల 12 నుంచి సమ్మె బాట పట్టనున్నట్లు ప్రకటించారు. మహిళల ఉచిత ప్రయాణంతో పడిన అదనపు భారం (మిగతా 2లో)

### పంచభూతాలనూ
## దోచుకున్న జగన్

- జగన్ తనమోసపూరిత వైఖరిని మార్చుకోవాలి..
- అసహ్యించుకునేలా గత ఐదేళ్ల పాలన..
- అధికారంలోకి వస్తామని జగన్ పగటి కలలు..
- మంత్రి సత్యకుమార్ యాదవ్...



**అమరావతి (తెలుగోడు), జనవరి 8 :**
గత ఐదేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి పంచభూతాలను కూడా దోచుకున్నారని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. రాయలసీమ ప్రజలపట్ల మొసలి కన్నీరు కారుస్తున్న జగన్ మోహన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాభవాన్ని గుర్తుచేసుకుని, దానికి గల కారణాలు తెలుసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ హితవు పలికారు. 2019 ఎన్నికల్లో జగన్ పార్టీకి మొత్తం 52 స్థానాల్లో 49 సీట్లను కట్టబెట్టిన సీమ ప్రజలు 2024 ఎన్నికల్లో టీడీపీకి 45 స్థానాలతో ఎందుకు అందలం ఎక్కించారో గుర్తెరిగి, ఇప్పటికైనా జగన్ తన మోసపూరిత వైఖరిని మార్చుకోవాలని మంత్రి అన్నారు. గత ఎన్నికల్లో తన ఓటమి రాయలసీమ ప్రజల దురదృష్టముంటూ (మిగతా 2లో)

### పూరీ-తిరుపతి
## రైల్లో మంటలు

- వెంటనే రైలును ఆపి మంటలను ఆర్పిన సిబ్బంది...



**రాజమండ్రి (తెలుగోడు), జనవరి 8 :**
పూరి నుంచి తిరుపతి వెళ్లే 17479 నంబర్ రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో రైలు రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయింది. రైలులోని బీ5 బోగీలో నుంచి పొగలు రావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. (మిగతా 2లో)

### మీసం మెలేసిన
## సీమ పౌరుషం

- కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వ్యాఖ్యలపై జెసి ఫైర్..
- నేను రాయలసీమ బిడ్డనే.. పౌరుషంఉంది.
- 'మూడేళ్ల తర్వాత కాదు.. దమ్ముంటే ఇప్పుడే రావాలని జెసి సవాల్ ..



**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 8 :**
రాయలసీమ పౌరుషంపై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కేతిరెడ్డి వ్యాఖ్యలు రాయలసీమ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డారు. 'నేను రాయలసీమ బిడ్డనే.. నాకు పౌరుషం ఉంది. కానీ కేతిరెడ్డి కుటుంబానికే (మిగతా 2లో)

### మీ వయసుతోపాటు మీరు
## జోకరయ్యారు

- మీ బెదిరింపులకు బెదరం..
- సీమకు స్టీల్‌ఫ్యాక్టరీ, ఎయిమ్స్,హైకోర్టు తీసుకురండి..
- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి..



**ధర్మవరం (తెలుగోడు), జనవరి 8 :**
తాడిపత్రి టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీరుపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'జేసీ ప్రభాకర్ రెడ్డి.. మా కుటుంబంపై విమర్శలు మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. రాయలసీమకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీరని ద్రోహం చేశారు. (మిగతా 2లో)

### ఐప్యాక్‌పై
## ఈడీ మెరుపు దాడులు

- కోల్‌కత్తాలోని ఐప్యాక్ కార్యాలయంపై ఈడీ దాడులు..
- ఐప్యాక్ వద్ద నిక్షిప్తమైన పార్టీల సమాచారంపై కుట్ర..
- పిఎంఎల్ఏ పరిధిలోని నిధులు ఐప్యాక్‌కు అందినట్లు గుర్తింపు.
- ఈడీ దాడులపై మమతా నిరసన...




**కోల్‌కత్తా (తెలుగోడు), జనవరి 8 :**
ప్రముఖ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ గ్రూపు ఐ ప్యాక్ పై ఈడీ దాడులు సంచలనంగా మారాయి. త్వరలో అయిదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. గతంలోనూ.. ఇప్పుడూ పలు పార్టీలకు ఐ ప్యాక్ రాజకీయ కన్సల్టెన్సీగా పని చేసింది. నాడు ఏపీలో జగన్ నుంచి నేడు పశ్చిమ బెంగాల్ లో మమతా వరకు ఐ ప్యాక్ సేవలు అందుతున్నాయి. అనేక రాజకీయ పార్టీల సమాచారం ఐ ప్యాక్ వద్ద నిక్షప్తం అయి ఉంది. కాగా, ఐ ప్యాక్ పై ఈడీ దాడులను బెంగాల్ సీఎం మమతా తప్పు బట్టారు. కాగా, ఈ దాడుల పైన ఇప్పుడు రాజకీయంగా దుమారం మొదలైంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాల ఏర్పాటు వెనుక కీలక పాత్ర పోషించిన ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల తాజా నిర్ణయం సంచలనంగా మారింది. (మిగతా 2లో)

## మహిళలకు ఆర్థిక భరోసా



**గుంటూరు (తెలుగోడు), జనవరి 8 :**

- పొదుపు సంఘాలకు నేరుగా రుణసదుపాయం..
- ఎపి మహిళలు అద్భుతంగా పనిచేస్తున్నారు..
- సరస్ మేళాలో సిఎం చంద్రబాబు..

ఆన్‌లైన్‌లోనే పొదుపు సంఘాలు రుణాలు తీసుకునే సదుపాయం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మహిళా సంఘాలను సమర్థవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు. గుంటూరు నగర శివారులో ఏర్పాటు చేసిన సరస్ మేళాలో సీఎం మాట్లాడారు. పొదుపు సంఘాలు రూ.26వేలకోట్ల నిధిని ఏర్పాటు చేశాయి. 1.13 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. రూ.5,200 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నారు. పొదుపు సంఘాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. నా మాట విన్న కుటుంబాలు ఇప్పుడు బాగుపడ్డాయి. ఎక్కువ తలసరి ఆదాయం పొందేది మన తెలుగువారి కుటుంబాలే. దేశంలోని బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకురావాలి. మహిళల శక్తి నాకు తెలుసు. మన రాష్ట్రంలోని మహిళలు.. ఉత్తర భారతదేశంలోని మహిళలకు (మిగతా 2లో)

# చరిత్రహీనులవుతారు

(మొదటి పేజీ (తరువాయి)

విమర్శించారు. భోగాపురం విమానాశ్రయానికి అన్ని అనుమతులు తమ హయాంలోనే తెచ్చామని జగన్ వివరించారు. ఎయిర్ పోర్టుకు వ్యతిరేకంగా 130 కేసులు వేయించారని చెప్పారు.భోగాపురం భూ సేకరణ కోసం రూ 960 కోట్లు ఖర్చు చేసామని వివరించారు. నిర్వాసితులకు భూములు కేటాయించామని చెప్పారు. కోవిడ్ సమయంలోనూ ఏయిర్ పోర్టు పనులు ఆగలేదన్నారు. 2026 లో తొలి విమానం లాండ్ అవుతుందని తాను నాడు శంకుస్థాపన రోజునే చెప్పానని గుర్తు చేసారు. కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలో చేసిన అప్పుల లెక్కలను జగన్ వెల్లడించారు. రూ 3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసారని మండిపడ్డారు.
అదేవిధంగా అమరావతి రాజధానిగా నిర్మాణం.. తాజా నిర్ణయాల పైన మాజీ సీఎం జగన్ స్పందించారు. రివర్ బేసిన్ లో రాజధాని నిర్మాణం చేస్తున్నారని చెప్పారు. నదీ పరివాహక ప్రాంతంలో భవనాలను నిర్మిస్తేనే అంగీకరించరని... రాజధాని నిర్మాణం ఎలా సాధ్యమని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారం లో సుప్రీం కోర్టు సైతం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రివర్ బేసిన్ లో కాకుండా విజయవాడ - గుంటూరు మధ్య రాజధాని నిర్మాణం చేస్తే బాగుండేదని జగన్ మరోసారి పేర్కొన్నారు. అమరావతి లో ఇప్పటికీ చెబుతున్న స్థాయిలో ఎక్కడా అభివృద్ధి కనిపించటం లేదని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ, కరెంట్, మంచినీరు వంటి మౌలిక వసతుల కల్పనే ఎకరాకు రెండు కోట్లు కావాలని.. ఆ లెక్కన వసతుల కల్పన కోసమే లక్ష కోట్లు అవసరం అవుతాయని జగన్ లెక్కలు చెప్పారు. ఎక్కడ నుంచి ఈ మొత్తం తీసుకొస్తారు.. ఎలా సాధ్యం అవుతుందని జగన్ ప్రశ్నించారు.అమరావతి రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయటం లేదని జగన్ పేర్కొన్నారు. భూములు ఇచ్చిన రైతులు ఆందోళనలో ఉన్నారని వివరించారు. జగన్ వ్యాఖ్యల పైన మంత్రి నారాయణ ఘాటుగా స్పందించారు. లీగల్ గా ఎలాంటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. రివర్ బేసిన్ లో ఎక్కడా నిర్మాణాలు లేవని స్పష్టం చేసారు. ప్రతీ రాష్ట్రానికి రాజధాని అవసరమని పేర్కొన్నారు. అమరావతికి వ్యతిరేకంగా పని చేయటం వలనే 2019 లో 11 సీట్లకు పరిమితం అయ్యారని చెప్పుకొచ్చారు. ప్రజల ఆమోదం తోనే లాండ్ పూలింగ్ చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి సమాచారం లేకుండా వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. నదీ గర్భంలో రాజధాని లేదనే విషయం జగన్ తెలుసుకోవాలని సూచించారు. రాజధాని మాస్టర్ ప్లాన్ పైన అవగాహన లేకుండా మాట్లాడటం సరి కాదన్నారు. వర్షాల కారణంగా అమరావతిలో పనులు జరగలేదని.. తరువాత వేగవంతం అయిన ట్లు నారాయణ వివరించారు. చెప్పిన సమయానికే రాజధానిలో నిర్మాణాలను పూర్తి చేస్తామని నారాయణ స్పష్టం చేసారు.

# పంచభూతాలనూ వదలని జగన్

(మొదటి పేజీ (తరువాయి)

జగన్ చేసిన వ్యాఖ్యలు పెత్తందారి, ఆహంకార, అప్రజాస్వామిక వైఖరికి మరోసారి అద్దంపట్టిందని పేర్కొన్నారు. జగన్ ఐదేళ్ల పాలన సీమ ప్రజలు అసహ్యించుకునేలా ఉన్నాయన్నారు.రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో తగిన అనుమతులు లేకుండా భారీ వ్యయంతో పనులు చేపట్టిన జగన్ ఎన్జీటీ ఆదేశాలతో వాటిని అర్ధాంతరంగా నిలిపివేసిన వాస్తవాన్ని విస్మరించి, నేటి కూటమి ప్రభుత్వంపై బురుదజల్లడం తనకు అంటిన మకిలిని తొలగించుకోవడానికేనని అన్నారు. ఐదేళ్లపాలనలో పంచభూతాలను దోచుకున్న జగన్ రెడ్డికి అభివృద్ధి, సంక్షమాల సమన్వయ వారధిగా ఖ్యాతిగాంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విమర్శించే అర్హత లేదని మంత్రి స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబు స్థాయికి జగన్ రెడ్డి ఏ మాత్రం సరిపోరని, వారివురి మధ్య నక్కకు నాగ లోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గతాన్ని మరచి తాను మళ్లీ అధికారంలోనికి వస్తానని జగన్ రెడ్డి పగటికలలు కంటున్నారని, కళ్లు తెరిచి రాష్ట్ర ప్రజలు తిరిగి ఎన్నటికీ తనను అంగీకరించరన్న కఠోర వాస్తవాన్ని జగన్ రెడ్డి తెలుసుకోవాలని మంత్రి హితవు పలికారు. 2024లో జగన్ సీఎంగా దిగిపోయే నాటికి రూ.2,400 కోట్ల మేరకు ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్ పెట్టారని విమర్శించారు. ఈ బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. రాజకీయ ఉనికి కోసం వైద్య సేవల అమలుపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారని మండిపడ్డారు. గత 13 నెలల కూటమి పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంకు జగన్ హయాంలో కంటే 80% పెరుగుదల నమోదైందని, లబ్ధిదారుల సంఖ్య 21% పెరిగిందని, దీని అర్థమేంటని పశ్నించారు. పదే పదే జగన్ అసత్యాలు పలుకడం ఆయనలోని నెలకొన్న నైరాశ్యాన్ని తెలియచేస్తుందన్నారు. తన నిర్వాకాలతో రాజకీయ సమాధికి చేరువగా ఉన్న మాజీ సీఎం నిరంతర అసత్యాలతో అధికార సౌధాలు నిర్మించలేరని మంత్రి ఎద్దేవా చేశారు. వైద్యం వంటి ముఖ్యమైన రంగాల్లో పీపీపీ విధానం అనుసరణీయమని దేశ విదేశాల్లో స్పష్టమవుతుండగా ప్రైవేటీకరణగా జగన్ పేర్కొనడం ఆయన అవివేకం. అహంకారానికి నిదర్శనమని మంత్రి దుయ్యబట్టారు.

# మీరు జోకరయ్యారు

(మొదటి పేజీ (తరువాయి)

కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయకుండా అడ్డుపడ్డారు. అనంతపురం జిల్లాలో ఎయిమ్స్ ఏర్పాటు కాకుండా అడ్డుపడ్డారు. కడపలో స్టీల్ ఫ్యాక్టరీ రాకుండా మొకాలడ్డారు.జేసీ ప్రభాకర్ రెడ్డికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే చంద్రబాబుతో మాట్లాడి ఇవన్నీ తీసుకురాగలరా?. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై సీమకు చెందిన మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు ఎందుకు నోరు విప్పలేదు?. మీలో సీమ పౌరుషం ఉంటే చంద్రబాబును నిలదీయాలి కదా?. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి బతుకేంటో అందరికీ తెలుసు. మీ వయసుతో పాటు మీరు జోక్టర్లయ్యారు.. మీ మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు..నాపై పిచ్చికూతలు కూయడం కాదు.. అభివృద్ధి చేసి చూపెట్టండి. అసెంబ్లీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్పై సీఎం రేవంత్ చర్చించారు. మీకు చేతనైతే రేవంత్ రెడ్డితో మాట్లాడండి. రాయలసీమ టీడీపీ నాయకులకు పౌరుషం చచ్చిపోయింది. దివాకర్ రెడ్డి రాజకీయాల్లో ఉంటే దీనిపై కచ్చితంగా స్పందించేవారు' అని ఘాటు విమర్శలు చేశారు.

# రైల్లో మంటలు

(మొదటి పేజీ (తరువాయి)

సిబ్బంది వెంటనే అప్రమత్తమై ప్రయాణికులను సురక్షితంగా బోగీల నుంచి కిందకు దింపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని రైల్వే అధికారులు తెలిపారు. ఘటనకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ఆ ప్రాంతానికి చేరుకుని మంటలు వచ్చిన బోగీని పరిశీలించింది. ఈ ఘటనతో కొంతసేపు రైలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు గంటా 40 నిమిషాల పాటు రాజమండ్రి రైల్వే స్టేషన్లో రైలును అధికారులు నిలిపివేశారు. విస్తృత తనిఖీల తర్వాత రాజమండ్రి రైల్వే స్టేషన్ నుంచి తిరుపతికి రైలు బయలుదేరి వెళ్లింది.

# రప్పారప్పా విధానం..

(మొదటి పేజీ (తరువాయి)

కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే మన అజెండా కావాలని తెలిపారు. అభివృద్ధి - సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చామన్నదే కూటమి ప్రభుత్వ విధానమని తేల్చిచెప్పారు. వైసీపీ కుట్రలను పార్లమెంట్ వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలని, పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపైకి వచ్చి వైసీపీ అసత్య ప్రచారాలకు ధీటుగా బదులివ్వాలని మంత్రి సూచించారు. మంత్రులు ప్రజావేదికలో తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు. తమ తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలని ఆదేశించారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జి మంత్రులు పనిచేయాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# హల్వా బాగుంది

(మొదటి పేజీ (తరువాయి)

ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం స్వయంగా పరిశీలించారు. ఒక స్టాల్‌లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వా రుచి చూసి.. టేస్ట్ బాగుందని నిర్వాహకులను అభినందించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను సీఎం ఆసక్తిగా తిలకించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా

(మొదటి పేజీ (తరువాయి)

శిక్షణ ఇచ్చారు. మహిళా సంఘాలను సమర్థవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. మహిళలు ఫ్రీగా బస్సులో తిరిగే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించింది' అని సీఎం వివరించారు. అంతకు ముందు సరస్ మేళాలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం వీక్షించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

# మీసం మెలేసిన సీమ పౌరుషం

(మొదటి పేజీ (తరువాయి)

పౌరుషం లేదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు మూడేళ్ల తర్వాత చూస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారని, దమ్ముంటే ఇప్పుడే రావాలని సవాల్ విసిరారు. 'మూడేళ్ల తర్వాత కాదు.. ఇప్పుడే చూసుకుందాం రండి' అంటూ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. రాయలసీమకు పౌరుషం లేదని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడటం దురహంకారమని, ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాయలసీమ ప్రజలు చెప్పులతో కొడతారని జేసీ హెచ్చరించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఉప్పు కారం తిన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇప్పుడు ఎక్కడ? ఆయన కొడుకులు ఎక్కడున్నారు? అంటూ ప్రశ్నించారు. ధర్మవరంలో కేతిరెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 'గుడ్ మార్నింగ్' అంటూ షో చేయడం తప్ప ప్రజలకు ఏం చేశారని విమర్శించారు. 'పౌరుషం లేని మీరు రాయలసీమ పౌరుషం గురించి మాట్లాడతారా?' అంటూ మండిపడ్డారు. నీటి ప్రాజెక్టుల విషయంలో వైసీపీ రాజకీయాలు చేస్తే రైతులే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కేతిరెడ్డి వద్ద ఉన్న కార్లు, గుర్రాలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నాయుడు మంచివారు కాబట్టే ఇప్పటి వరకు ఓపికగా ఉన్నామని, అభివృద్ధి కోసం ఆయన తిరుగుతుంటే.. వైసీపీ నేతలు రప్పా రప్పా అంటూ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇంకోసారి రాయలసీమ పేరు తీస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. దమ్ముంటే రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు రావాలని.. చంద్రబాబు ఏం చేశారో?.. జగన్ ఏం చేశారో? ప్రజల ముందు తేలుద్దాం అంటూ జేసీ ఛాలెంజ్ విసిరారు. చీము, రక్తం ఉంటే తాడిపత్రికి రావాలన్నారు. అవసరమైతే మళ్లీ జైలుకి వెళ్లడానికి కూడా సిద్ధమేనని జేసీ స్పష్టం చేశారు. కేతిరెడ్డి కుటుంబం రాయలసీమ ప్రజలను తక్కువ అంచనా వేస్తే తగిన ఫలితం తప్పదని జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు..

# అద్దెబస్సుల సమ్మెబాట

(మొదటి పేజీ (తరువాయి)

మేరకు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏపీఎస్ఆర్టీసీలోని అద్దె బస్సుల యజమానుల సంఘం కీలక ప్రకటన చేసింది. ఈ నెల 12వ తేదీ నుంచి బస్సులను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల్లోని ఆర్టీసీ అద్దె బస్సులు నిలిచిపోనున్నాయి. ఈ మేరకు ఈ రోజు నోటీసు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఉచిత బస్సు పథకం అమల్లోకి తెచ్చింది. గత ఏడాది ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పేరుతో ఈ పథకం అమలు చేస్తోంది.ఈ పథకం వచ్చిన తరువాత బస్సుల నిర్వహణ వ్యయం పెరిగిందని అద్దె బస్సుల నిర్వాహకులు చెబుతున్నారు. ఈ మేరకు ఒక్కో బస్సుకు నెలకు రూ 15 వేల నుంచి రూ 20 వేలు అదనంగా చెల్లించాలని కొంత కాలంగా ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. ఈ విషయం పై తాజాగా ఆర్టీసీ అధికారులు చర్చలు చేసారు. ఒక్కో బస్సుకు నెలకు రూ 5,200 చొప్పున చెల్లించేలా సర్క్యులర్ జారీ చేసారు.ఈ చెల్లింపు నిర్ణయం పైన ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులు సంఘం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎంత పెంచుతున్నారో తమకు చెప్పకుండా సర్క్యులర్ జారీ చేసారని ఆరోపిస్తూ. సమ్మె కు వెళ్లాలని డిసైడ్ అయ్యారు. కాగా, ఆర్టీసీ లో 2,700 అద్దె బస్సులు ఉన్నాయి. వీటిలో స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్న పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ లు ఉన్నాయి. ఇప్పటికే ప్రకటించిన విధంగా సమ్మెకు వెళ్తే ఈ నెల 12 నుంచి ఈ బస్సులు నిలిచి పోనున్నాయి.సమ్మె జరిగితే సంక్రాంతి పండుగ వేళ ఈ నిర్ణయం ప్రయాణాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే.. ఆర్టీసీ అధికారులు అద్దె బస్సుల యజమానులతో చర్చించేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అద్దె బస్సులు ఎక్కువగా పట్టణ.. గ్రామీణ ప్రాంతాల పరిధిలో సేవలు అందిస్తున్నాయి. సంక్రాంతికి సొంత ఊర్లకు వెళ్లే వారికి ఈ బస్సులు నిలిచిపోతే సమస్యలు తప్ప వనే ఆందోళన వ్యక్తం అవుతోంది. దీంతో.. ఇప్పుడు ఆర్టీసీ తీసుకునే నిర్ణయం పైన ఉత్కంఠ నెలకొంది.

# ఐప్యాక్‌పై ఈడీ మెరుపుదాడులు

(మొదటి పేజీ (తరువాయి)

కోల్‌కత్తాలోని ఐప్యాక్ కార్యాలయంపై గురువారం ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సంస్థ సహవ్యవస్థాపకుడు, డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో కూడా సోదాలు చేస్తోంది.పీఎంఎల్ఏ (ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్) కింద జరుగుతున్నా యని అధికారులు స్పష్టం చేశారు. ఐప్యాక్‌కు సంబంధించిన నిధుల లావాదేవీలపై అనుమానా లతోనే ఈ దాడులు జరిగినట్లు ఈడీ అధికారులు పేర్కొన్నారు. అందులో భాగంగా ఐ ప్యాక్ కు పీఎంఎల్ఏ పరిధిలోకి వచ్చే నిధులు అందినట్లు ప్రాథమికంగా గుర్తించారు. కొన్ని లావాదేవీలు, ఫండింగ్ సోర్సులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని సమాచారం. అయితే, ఇప్పటివరకు ఈడీ అధికారులు అధికారికంగా ఎలాంటి తుది ప్రకటన చేయలేదు. దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.కాగా, రతీక్ జైన్ తృణముల్ కాంగ్రెస్ ఐటీ సెల్ అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. అటు ఈడీ దాడులను నిరసిస్తూ బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ప్రతీక్ జైన్ నివాసానికి వెళ్లారు. రాజకీయ కుట్రలో భాగంగానే తనిఖీలు చేస్తున్నారని మమత మండిపడ్డారు. తమ పార్టీకి చెందిన హార్డ్‌డిస్క్, అభ్యర్థుల జాబితా, సంస్థాగత డేటాను ఈడీ అధికారులు సీజ్ చేసేందుకు ప్రయత్నిస్ తున్నారని ఆరోపించారు. ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ దాడులను రాజకీయ ప్రేరేపితమైనవిగా ఆగ్రహం వ్యక్తం చేసారు.తమ పార్టీకి చెందిన వ్యూహాలను తెలుసుకునేందుకే ఈడీ సోదాలు జరుపుతోందని అన్నారు. బీజేపీ కార్యాలయంపై తాము సోదాలు జరపలేమా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచేందుకు సర్ పేరుతో ఓటరు జాబితా నుంచి ఓటర్ల పేర్లను తొలిగిస్తూ మరోపక్క తమ పార్టీకి చెందిన సమాచారాన్ని దొంగలిస్తున్నారని మమత ఆరోపించారు. బంగాల్‌లో ఐప్యాక్ సంస్థ టీఎంసీకి సేవలందిస్తోంది. దీంతో.. ఇప్పుడు ఈ వ్యవహారం బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల కు సిద్ధం అవుతున్న వేళ సంచలనంగా మారుతోంది.

# అవినీతి కేసుల్లో సుప్రీం కీలక తీర్పు

## హైకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 8 :**



ఆంధ్రప్రదేశ్‌లో 2016-2020 మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగులపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన 13 ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఏపీ విభజన తర్వాత విజయవాడలోని ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను ప్రత్యేక పోలీస్ స్టేషన్‌గా అధికారికంగా నోట్గి÷ చేయలేదన్న టెక్నికల్ కారణంతో హైకోర్టు ఆ ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన కేసులో హైకోర్టు ఆదేశాన్ని సుప్రీంకోర్టు రద్దు చేస్తూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. కేసులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, సిద్ధార్థ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. ఇలాంటి టెక్నికల్ కారణాలతో దేశవ్యాప్తంగా అనేక అవినీతి కేసులు హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఈ తీర్పు మైలురాయిగా నిలుస్తుంది.

# నదీగర్భంలో రాజధాని



(మొదటి పేజీ (తరువాయి)

కార్యాలయంలోజగన్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా నదీగర్భంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నారని జగన్ ఆరోపించారు. దీనిని సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాజధాని అనే పదమే లేదని.. సీఎం ఎక్కడ కూర్చొంటే అదే రాజధాని అంటు ఆయన పునరుద్ఘాటించారు. నదీ గర్భంలో భవన నిర్మాణాలకి అనుమతులివ్వరని.. అలాంటింది రాజధాని నిర్మాణం చేపడుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. రహదారులు, నీరు, విద్యుత్ సరఫరా లేని ప్రాంతంలో రాజధాని నిర్మాణం అంటూ వైఎస్ జగన్ వ్యంగ్యంగా అన్నారు. సో కాల్డ్ క్యాపిటల్ అంటూ అమరావతిని ఆయన అభివర్ణించారు. అమరావతి రాజధానిగా ఉండడం వల్ల తమకేమీ అభ్యంతరం లేదని ఇటీవల వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తాజాగా వైఎస్ జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. ఇకపోతేరాజధాని అనే పదానికి రాజ్యాంగంలో ప్రత్యేక నిర్వచనం లేదని, భారత రాజ్యాంగంలో 'రాజధాని' అనే పదం ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన స్పష్టం చేశారు. 'ప్రభుత్వం ఎక్కడి నుంచి పని చేస్తే.. అదే ఆ రాష్ట్ర రాజధాని' అని పేర్కొన్న జగన్.. శాసనసభ, మంత్రులు, అధికారులు అందరూ అక్కడి నుంచే పాలన సాగిస్తారని, పాలనా వ్యవస్థ మొత్తం అక్కడి నుంచే నడుస్తుందన్నదే రాజధాని అసలైన అర్థం అని వివరించారు.అసలు, నదీ పరివాహకంలో రాజధాని నిర్మాణం సరికాదు అన్నారు వైఎస్ జగన్.. అమరావతి ప్రాంతంలో రాజధాని నిర్మాణంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఆయన.. నదీ పరివాహక ప్రాంతంలో రాజధాని నగరం నిర్మించాలనుకోవడం సరికాదని, రివర్ బేసిన్‌లో భవనం కట్టడానికే సాధారణంగా అనుమతి ఉండదని, అలాంటి ప్రాంతంలో మొత్తం నగర నిర్మాణం చేపట్టాలనుకోవడం ప్రమాదకరమైన, అవివేకమైన నిర్ణయం అని విమర్శించారు వైఎస్ జగన్.అమరావతి భౌగోళికంగా, మౌలికంగా రాజధానికి అనువైన ప్రాంతం కాదని అన్నారు వైఎస్ జగన్.. విజయవాడ, గుంటూరు నగరాలకు దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో అమరావతి ఉందని, విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు లేని ప్రాంతమని, రోడ్లు, పవర్, వాటర్ కనీస అవసరాలే లేని చోట రాజధాని నిర్మాణం ఎలా సాధ్యం..? అని ప్రశ్నించారు. ఇక, 'రివర్ బేసిన్‌లో భవనాల నిర్మాణానికే అనుమతులు ఉండవు.. అలాంటిది నగరం నిర్మిస్తామనడం సరికాదు' అంటూ జగన్ ప్రభుత్వ నిర్ణయంపై తన అభిప్రాయాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల సౌకర్యం, భద్రత, అభివృద్ధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని రాజధాని నిర్ణయం ఉండాలని, పాలనా కేంద్రం ఎక్కడి నుంచి సమర్థంగా పనిచేస్తుందో అదే రాజధానిగా గుర్తించబడుతుందని పేర్కొన్నారు.

# భారత్‌పై పడనున్న మరో భారం

## ఏకంగా 500ల శాతం సుంకాల విధింపుకు సిద్ధం

## బిల్లును సిద్ధం చేసిన అమెరికా



**వాషింగ్టన్ (తెలుగోడు), జనవరి 8 :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం-బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది. బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్-బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది.అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

# నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల మోసం

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 5 :**

ఒక వ్యవస్థీకృత ముఠా నిర్వహిస్తున్న నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఆరు రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్, మొతిహరి, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, కేరళలోని ఎర్నాకులం, పండలం, అడూర్ మరియు కోడూర్, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ప్రయాగ్‌రాజ్ మరియు లక్నోలోని 15 ప్రదేశాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో మొదట ఈ కుంభకోణాన్ని గుర్తించినప్పటికీ, అటవీ, పోస్ట్, ఐటి, హైకోర్టు, ప్రజా ప్రనుల శాఖ, బీహార్ ప్రభుత్వం, ఢిల్లీ అభివృద్ధి అథారిటీ, రాజస్థాన్ సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ సంస్థలు సహా 40కి పైగా విభాగాల్లో ఈ స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ ముఠా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లను అనుకరిస్తూ నకిలీ ఇమెయిల్ ఖాతాలను వినియోగించి మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నమ్మించేందుకు రైల్వేలు, ఇతర సంస్థల్లో నియమించిన కొంతమంది బాధితులకు ఈముఠా రెండు నుండి మూడు నెలల వరకు జీతాల చెల్లింపులు కూడా చేశాయని అన్నారు. ÷రిళిల్‌కతాలో కొనసాగుతున్న ఇడి దాడులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు రాజకీయ ప్రేరేపితమని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఐ-ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన సోదాల్లో ఇడి అధికారులు టిఎంసి హార్డ్ డిస్క్‌లు, అంతర్గత పత్రాలు, రహస్య డేటాను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. జైన్ నేతృత్వంలోని కన్‌స్టలెన్సీ
సంస్థ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కి చెందిన ఐటి సెల్‌ను కూడా ఐ-ప్యాక్ నిర్వహిస్తోంది. అధికార పార్టీ అంతర్గత వ్యూహం, అభ్యర్థుల జాబితాలు, గోప్యమైన డిజిటల్ మెటీరియల్‌ను ఇడి యాక్సెస్ చేసేందుకు యత్నిస్తోందని, ఆ సమాచారానికి, ఆర్థిక దర్యాప్తుతో సంబంధం లేదని అన్నారు. తమ పార్టీ వ్యూహం, ప్రణాళికలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను తీసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల అంతర్గత పత్రాలను సేకరించడం ఇడి పనా అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ పక్రియు బెదిరింపుగా అభివర్ణించారు. ఇది చట్ట అమలు సంస్థ కాదని, రాజకీయ ప్రతీకారమని అన్నారు. హోంమంత్రి దేశాన్ని రక్షించే వ్యక్తిలా కాకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.


ఇరుముడులతో శబరిమల బయలుదేరిన అయ్యప్ప భక్తులు

# శబరిమల దర్శనానికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**కనేకల్ (తెలుగోడు), జనవరి 8 :**
కనేకల్ పట్టణంలోని శ్రీ చిక్కనేశ్వర వడియార్ చెరువు గట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం రోజున స్వాములకు ఇరుముడిని కట్టారు, స్వాములు ఉదయం నుండి అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు గురు స్వాములు చే ఇరుముడి కట్టి స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వాములు భక్తులు అందరూ శబరిమలై కి ఆలయం చుట్టూ ప్రదక్షణలు గావించారు, అనంతరం స్వాములు శబరిమలై స్వామి దర్శనానికి బయలుదేరారు. గురు స్వామి ములు సూర్యప్రకాష్ ,అభిలాష్, నాగప్ప, గురుస్వామి, అంజలి ఫోటో స్టూడియో మల్లి స్వామి, హెూటల్ శివ, ప్రసాద్,గణేష్ స్వామి, వీరందరూ అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. భక్తులు అనంతరం ఆలయ కమిటీ వారికి కర్ణాటక రాంపురం వాసులు కనకదాసు రఘు కమల వీరి కుటుంబ సభ్యులు 10.116లో ఇచ్చి శాశ్విత అన్నదానం లో సభ్యులుగా చేరారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి తిమ్మప్ప గురుస్వామి చిక్కన్న స్వామి ఆలయ అధ్యక్షులు నాగభూషణం సుబ్రహ్మణ్యం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


బిఎల్వోలతో మాట్లాడుతున్న తహసీల్దార్ బ్రహ్మయ్య

# బిఎల్‌వోలు మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

*తహసీల్దార్ బ్రహ్మయ్య ..*

**కనేకల్ (తెలుగోడు), జనవరి 8 :**
బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ బ్రహ్మయ్య ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం బిఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్వే2025 కు సంబంధించి 2002 ఓటరు లిస్ట్ లో ఉన్న ఓటర్ లను 2025 ఓటర్ లిస్ట్ లో ఉన్న ఓటర్ లకు మ్యాపింగ్ చేయు విషయమై బిఎల్వోలు మ్యాపింగ్ చేయు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయవలెనని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మ్యాపింగ్ విధానం ఈ విధంగా కోరిక గతిన పూర్తి చేయాలో సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య, సూపర్ వైసర్ ఆర్ ఎస్డిటి విజయ్ కుమార్, వీఆర్వో కరణం పవన్, జూనియర్ అసిస్టెంట్ రాజు బిఎల్వోలు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణ పనుల పరిశీలన

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 8 :**
స్థానిక గాంధీకట్ట నుండి నంద్యాల రోడ్డు వరకు నిర్మిస్తున్న రహదారి నిర్మాణం పనులను గురువారం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పరిశీలించారు. పట్టణంలోని పాతకోట నందు జరుగుతున్న డ్రైనేజీ, రోడ్డు పనులను శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ ఈ డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం పూర్తయితే గాంధీ కట్ట నుండి నంద్యాల రోడ్డు వరకు ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతుందన్నారు. తాడిపత్రి ప్రజల కళకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.


అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

# శ్రీ శివ లక్ష్మ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఎలాంటి గ్రహణం అడ్డంకులు లేవు

**అర్చకులు హరికృష్ణ శర్మ స్వామి..**

**యాడికి (తెలుగోడు), జనవరి 8 :**
యాడికి మండల కేంద్రంలోని వెలసిన పురాతన ఆలయం శ్రీ శివ లక్ష్మ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి మార్చి 6 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు అర్చకులు హరికృష్ణ శర్మ స్వామి తెలిపారు. చంద్ర గ్రహణం నేపథ్యంలో బ్రహ్మోత్సవాలపై భక్తులకు ఉన్న అపోహలపై ఆలయ అర్చకులు హరికృష్ణ శర్మ స్వామి వివరణ ఇస్తూ పండితులతో చర్చించి శాస్త్ర ప్రకారంగా చంద్ర గ్రహణం పాక్షకంగా ఉన్నందున స్వామి వారికి కంకణదారణ జరిగినప్పటి నుంచి ఎటువంటి అశోచములు వర్తించవని శాస్త్రం నిర్ధారించిందన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు, రథోత్సవం యధావిధిగా ప్రతి సంవత్సరం లాగానే ఎటువంటి అనుమానాలు తావు లేకుండా జరుగుతుందని వివరించారు.


శివలక్ష్మ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలపై గ్రామ పెద్దలతో మాట్లాడుతున్న అర్చకులు



వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ శివ నారాయణ, శాస్త్రవేత్తలు

# వేరుశనగ, కంది పంటల క్షేత్ర పరిశీలన

**తక్కువ పెట్టుబడితో అధిక లాభదాయకంగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలి..**
**మెట్ట వ్యవసాయంలో జి రామ్ జి..**
**వ్యవసాయ శాస్త్రవేత్తలు..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 8 :**
రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాబదాయకంగా ఉండే పంటలను సాగు చేయాలని కళ్యాణ్ దుర్గం కృషి విజ్ఞాన కేంద్రం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ శివ నారాయణ పేర్కొన్నారు. గురువారం బెళుగుప్ప మండలం పరిధిలోని కాలువపల్లి,హనిమిరెడ్డిపల్లి గ్రామాలలో రైతులు సాగు చేసిన వేరుశనగ కంది పంటలను కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ శివ నారాయణ క్షత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాదాయకంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గం నందు ఉన్న శాస్త్రవేత్తలను ద్వారా తమ ప్రశ్నలను నివృత్తి చేయించుకోవాలని అలాగే కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ ఆత్మ నుంచి రైతులను శిక్షణ కార్యక్రమం లో పాల్గొని వారితో వక్క, వరి మరియు కొబ్బరి పంటలలో చీడపీడల నివారణ గురించి తెలియజేశారు. కాలువపల్లి నందు వికసిత భారత్ జి రామ్ జి కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతులను ఉద్దేశించి మెట్ట వ్యవసాయంలో జిరాంజి కార్యక్రమాలు ద్వారా వర్షాధార మరియు భూ సంరక్షణ గురించి రైతులను అవగాహన కల్పించారు.అలాగే కె వి కె పనితీరు గురించి శాస్త్రవేత్తల ద్వారా శాస్త్రీయ సలహా మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు పాటించాలని అలా పాటించిన యెడల తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని పొందవచ్చని రైతులను ఉద్దేశించి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దన్న, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఈ చంద్రాయుడు, ఏవో పృథ్వి సాగర్,టీడీపీ సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, శాస్త్రవేత్తల బృందం, రైతులు పాల్గొన్నారు.



వ్యవసాయంలో జిరాంజీ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

# కెరీర్ ఎక్స్పోలో అంకంపల్లి విద్యార్థుల ప్రతిభ

**జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన శిల్ప, సుహాసిని..**
**విద్యార్థులను అభినందించిన హెచ్‌ఎం రాజశేఖర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 8 :**
బెళుగుప్ప మండల లోని అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శిల్ప సుహాసిని విద్యార్థినులు జిల్లాస్థాయి కెరీర్ ఎక్స్పో, ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 6వ తేదీన మండల స్థాయి శరీర ఎక్స్పో, ప్రదర్శన లో అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని బి శిల్ప కెరీర్ విభాగంలో డాక్టర్, సుహాసిని అనే విద్యార్థిని ఫ్యాషన్ డిజైనర్ కెరియర్ పై అద్భుతమైన ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయి కెరీర్ ఎక్స్పో ప్రదర్శనకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 9వ తేదీ శుక్రవారం జేఎన్టీయూలో జరిగే జిల్లాస్థాయి కెరీర్ ఎక్స్పో ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాస్థాయి కెరీర్ ఎక్స్పో ప్రదర్శనలో కూడా శిల్ప, సుహాసిని లు అత్యున్నత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షంస్తూ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, దాదాకలందర్,కుమార్ స్వామి, నరసారెడ్డి, వెంకటలక్ష్మ,శ్రీలత,రెహనా బేగం, పీడీ కోటప్ప అభినందించారు.


జిల్లాస్థాయి కెరీర్ ఎక్స్పోలో పాల్గొంటున్న అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శిల్ప, సుహాసినిని అభినందిస్తున్న హెచ్ఎం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం

# అగాపే ఆశ్రమానికి రెండు టాక్టర్ల కట్టెలు సరఫరా

**యాడికి (తెలుగోడు), జనవరి 8 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపేఅబశ్రీశ్రీ ఆశ్రమానికి గురువారం కట్టెల డిపో యజమాని జూటూరు బషీర్ 2 ట్రాక్టర్ల కట్టెలు సరఫరా చేశారు. ఆశ్రమానికి కట్టెలు లేవని ఇబ్బంది పడుతుంటే దేవుడే పంపించినట్టుగా బషీర్ దాతృత్వం కలిగి దయా గుణముతో ఎన్నో మార్లు కట్టెలు సరఫరా చేశారు. ఈసారి కూడా ఆశ్రమానికి వంటకు అవసరమయ్యే అబశ్రీశ్రీ2 ట్రాక్టర్ల కట్టెలు సరఫరా చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, అబశ్రీశ్రీ ఆశ్రమంలోని వారంతా ఉచితముగా పది రూపాయలు ఖర్చు పెట్టాలన్న ఎంతో మంచి మనసు ఉండాలి, అలాంటి మనసుతో కట్టెలు ఇస్తున్న ఆయనకు కృతజ్ఞతలు తెలిపి, సంతోష వ్యక్తం చేశారు.


ఆగాపే ఆశ్రమానికి రెండు టాక్టర్ల కట్టెలు ఇస్తున్న జూటూరు బషీర్


ఆగాపే ఆశ్రమానికి రెండు టాక్టర్ల కట్టెలు ఇస్తున్న జూటూరు బషీర్

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**యాడికి (తెలుగోడు), జనవరి 8 :**
మండల కేంద్రం, చుట్టుపక్కల మండలాలలో సేవలను కొనసాగిస్తున్న మేఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ను ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ 6 సంవత్సరాలు పూర్తి చేసుకుని 7వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఉన్నశ్రీ లక్ష్మ చెన్నకేశవ స్వామి దేవాలయం ఎదురుగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు , ఈ రక్తదాన శిబిరంలో ఆరోగ్యవంతులైన 18 సంవత్సరాలు పైబడిన రక్తదాన శిబిరాన్ని వచ్చి రక్తాన్ని ఇచ్చి విజయవంతం చేశారు. వీటి వలన ఆపదలో ఉన్నవారికి గర్భవతులకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు, యాక్సిడెంట్ కేసులు, తదితర కేసుల్లో ఈ బ్లడ్ క్యాంప్ లో సే కరించిన రక్తాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



యాడికిలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం


యాడికిలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం


గిరిజనులకు నాట్టుకోళ్లు పంపిణీ చేస్తున్న జె డి ప్రేంచంద్

# రైతులకు సబ్సిడీ నాటుకోళ్లు పంపిణీ

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 8 :**
ఆత్మకూరు మండలంలో మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో ఐకేపీ ద్వారా తండాలో నివసించే మహిళలకు 40 యూనిట్ల నాటుకోడిపిల్లలను సబ్సిడీపై పంపిణీ చేసారు. పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఏడి ప్రభాకర్, ఐకెపి ఏసి సుభద్రమ్మ, హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్ బాబు, భారీ పరిశ్రమల రాష్ట్ర డైరెక్టర్ వెంకట్ నారాయణ, ఆత్మకూరు ఎంపీడీవో లక్ష్మనరసింహ, ఏపీఎం పద్మావతి, వెటర్నరీ డాక్టర్ తేజస్విని, నాయకులు రవీంద్రారెడ్డి, సరళమ్మ, పోతన్న, వెలుగు లీడర్ లక్ష్మదేవమ్మ, సీసీలు, ఆనిమేటర్లు వివో లీడర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఒక్కక్క యూనిట్,ధర ( దాన, మెడికల్ కిట్, 16,కోడిపిల్లలు కలిపి) 6వేలు కాగా సబ్సిడీ రు.3600లు , లబ్దిదారుల వాటా 2400 రూపాయలు చెల్లిచారని జేడీ తెలిపారు.

# తాడిపత్రి మండలంలో చిరుత సంచారం

*గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలి..*
*రూరల్ సీఐ శివగంగాధర రెడ్డి..*

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 8 :**
తాడిపత్రి మండలం తలారిచెరువు గ్రామం సమీపంలోని అదానీ సిమెంట్ మైన్స్ క్వారీల వద్ద బుధవారం అర్ధరాత్రి చిరుతపులి సంచరించింది. అదానీ మైన్స్ సెక్యూరిటీ గార్డ్స్ చిరుతపులిని గుర్తించి, సెల్ ఫోన్ నందు చిరుతపులి ఫొటోలను చిత్రీకరించి, రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. తలారిచెరువు, ఊరు చింతల, ఆలూరు కోన, ఆలూరు పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించామని రూరల్ సీఐ తెలిపారు.



# భవిత కేంద్రంలో పిల్లలకు ఫిజియోథెరపీ

**యాడికి (తెలుగోడు), జనవరి 8 :**
యాడికి మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 4 ఆవరణలోని భవిత కేంద్రం నందు ప్రతి గురువారం మండల వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతుల పిల్లలు కి జరిగే ఫిజియోథెరపీ కార్యక్రమము ను మండల విద్యాధికారులు ఎం. కాశప్ప , ఎంఈఓ 2 కె.సీతారామాంజనేయులు పర్యవేక్షంచి తగిన చూచనలు చేశారు. ఫిజియోథెరపీ డాక్టరు ఐన రాధ ను పిల్లల అందరి పరిస్థితి ని అడిగి తెలుసుకొని, మండల వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు అందరూ గురువారం జరిగే ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారుల తో పాటు ×జు=ా లు రంగస్వామి రెడ్డి, నాగలక్ష్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉపాధ్యాయులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.


భవిత కేంద్రంలో పిల్లలకు ఫిజియోథెరపీపై అవగాహన కల్పిస్తున్న ఎంఈఓలు

# నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి గ్రామోత్సవం

**యాడికి (తెలుగోడు), జనవరి 8 :**
యాడికి మండల కేంద్రం నాయి బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ ఆవరణలో గురువారం నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు రామేశ్వరుడు ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్యాగరాజ స్వామి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి భాజాభజంత్రీలతో మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు రామసుబ్బయ్య, లక్ష్మినారాయణ, ఓబులేసు, మండల కన్వీనర్ సంజీవరాయుడు, నారాయణస్వామి , అశోకు, చందు తదితరులు పాల్గొన్నారు.


నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



అవగహన కల్పిస్తున్న అధికారులు

## బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు

**తనకల్లు (తెలుగోడు), జనవరి 8 :** తనకల్లు మండల పరిధిలోని తవలం గ్రామంలో ఆదర్శ రూరల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అండ్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆదర్శ రూరల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అండ్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మీదేవి, శివానంద హాజరయ్యారు. బ్యాంకు సేవల ఉపయోగాలు, బీమా, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకులలో ఉన్న అన్ని సంక్షమ పథకాలు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఖాతాదారుడు కచ్చితంగా ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. సైబర్ నేరాలు జరిగిన వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు.



పంటకోత ప్రయోగాలను పర్యవేక్షిస్తున్న ఏడిఏ లక్ష్మానాయక్

## కందుల కొనుగోలుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ఏడిఏ లక్ష్మానాయక్ ..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 8 :** రామాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన కంది పంటకోత ప్రయోగాలను ధర్మవరం ఎడిఏ లక్ష్మానాయక్ పర్యవేక్షంచారు. ప్రభుత్వం కందులను కొనుగోలు చేసేందుకు వీలుగా రైతులందరూ ఆర్ఎస్కే లో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. వేరుశనగ సాగులో టిక్కా ఆకు మచ్చ తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎరువుల వాడకంలో పొదుపు పాటించాలని, అధిక యూరియాతో చీడపీడల సమస్య పెరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి లక్ష్మీనరసింహ శర్మ, మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**రోళ్ల (తెలుగోడు), జనవరి 8 :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తునట్లు ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల మండలస్థాయి అధికారులు తప్పనిసరిగా వారి శాఖ పరిధిలో జరిగిన నివేదికలతో హాజరు కావాలని కోరారు. అదేవిదంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ లు సర్పంచ్ లు వివిధ హెూదా కలిగిన ప్రభుత్వ ప్రతినిధులు హాజరు కావాలని తెలిపారు.

**సర్వసభ్య సమావేశం జరిగేనా..**

మండల పరిషత్ పాలక వర్గం లేకపోవడం తో ఎంపీటీసీ లు హాజరై సర్వసభ్య సమావేశం జరుగుతుందా అని సందేహం వ్యక్తం అవుతుంది. ఎంపీపీ వైస్ ఎంపీపీ లను మార్చాలని 8 ఎంపీటీసీ లు అవిశ్వాస తీర్మానం పెట్టి సెప్టెంబర్ 29 న పాలక వర్గాన్ని రద్దు పరచిన విషయం తెలిసిందే. పాలక వర్గాన్ని రద్దు పరచి రెండు నెలల 20 రోజులైన ఎన్నికల నోటిఫికేషన్ రాకపోవడం తో అవిశ్వాస తీర్మానం పెట్టిన 8 ఎంపీటీసీ లు ఎప్పుడెప్పుడు ఎంపీపీ ఎన్నికలు నోటిఫికేషన్ వస్తుందొనని ఎదురు చూస్తున్నారు. శుక్రవారం జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరవుతారా, లేరా వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమావేశానికి రారానే సంకేతాలు ఎంపీటీసీ నుంచి వ్యక్తం అవుతుంది.




మండల పరిషత్ కార్యాలయం

## మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**జగ్గయ్యపేట (తెలుగోడు), జనవరి 8 :** కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగాసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షలు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని చిన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, కృష్ణా జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మాజీ మంత్రివర్గం నక్క ఆనంద్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లె సీతమ్మ, వైస్ చైర్మన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల భూహక్కులకు సంపూర్ణ భద్రతే ప్రభుత్వ ధ్యేయం

### ఉప్పలపాడులో నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ.. జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్..

**ముదిగుబ్బ (తెలుగోడు), జనవరి 8 :** రైతుల భూహక్కులకు సంపూర్ణ భద్రతే ప్రభుత్వ ధ్యేయం అని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు గ్రామంలో గురువారం నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భూములకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడం, వాటికి పూర్తి భద్రత కలిగించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. భూ రికార్డుల డిజిటలీకరణ, పారదర్శకత వల్ల రైతులకు అనేక రకాల ప్రయోజనాలు చేకూరతాయని తెలిపారు. భూమికి సంబంధించిన సమస్యలు తగ్గడమే కాకుండా, వివాదాలకు తావులేకుండా స్పష్టమైన హక్కులు కలుగుతాయని పేర్కొన్నారు.



నూతన పట్టాదార్ పాసు పుస్తకాలతో ఉప్పలపాడు రైతులు



గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

నూతన పట్టాదారు పాసు పుస్తకాలు అందుకోవడంతో రైతులు ప్రభుత్వ సంక్షమ పథకాలను సులభంగా పొందగలుగుతారని, బ్యాంకుల ద్వారా రుణాలు, సబ్సిడీలు, బీమా వంటి సేవలు వేగంగా అందుతాయని కలెక్టర్ వివరించారు. రైతుల సంక్షమమే ప్రభుత్వ ధ్యేయమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

భూ పరిపాలన వ్యవస్థను మరింత సులభతరం చేసి, రైతులకు సేవలు వారి గడప వద్దకే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డుల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, ముదిగుబ్బ తహసిల్దార్ నారాయణస్వామి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఇతర రెవిన్యూ సిబ్బంది, గ్రామ పెద్దిరెడ్డి, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# దేశ నవనిర్మాణం కోసం బీజేపీతో నడవాలి

### బిజెపిలో చేరిన నాయకులు.. మంత్రి కార్యాలయ నియోజవర్గం ఇన్చార్జ్ హరీష్ బాబు.. రాష్ట కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు ..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 8 :** మంత్రి సత్య కుమార్ యాదవ్ చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై, తాము కూడా నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ధర్మవరం నియోజవర్గంలో భారతీయ జనతా పార్టీ లోకి భారీగా చేరికలు కొనసాగునున్నట్లు మంత్రి కార్యాలయ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. బత్తలపల్లి లో గురువారం భారతీయ జనతా పార్టీలోకి చేరికల కార్యక్రమం స్థానిక ఆర్కే ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్యనేతలు ఎం. చెర్లోపల్లికి చెందిన కేసనపల్లి వెంకట చౌదరి, నలబోయినపల్లికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర చౌదరి భారీ ఎత్తున తమ అనుచర వర్గంతో కలిసి బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు నూతనంగా పార్టీలో చేరిన వారికి కాషాయ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూ, జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న అభివృద్ధికి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లభిస్తుందని కొనియాడారు. 2019- 2024 మధ్య జరిగిన వినాశకర



బిజెపిలో చేరిన నాయకులతో హరీష్ బాబు, సంధిరెడ్డి శ్రీనివాసులు



మాట్లాడుతున్న మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు

పాలనలో రాష్ట్ర అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని, కనీసం ఒక చెంచా సిమెంట్ కూడా వేయలేని అప్పటి ప్రభుత్వం, ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేసిందని, కానీ నేడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని హరీష్ బాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం పాలనకు, కూటమి 20 నెలల పాలనలో తాము చేసిన అభివృద్ధి పై ఏ బహిరంగ చర్చ కైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ మాట్లాడుతూ బిజెపి కోసం పనిచేయడం అంటే దేశం కోసం పని చేయడమేనని, ఇది క్రమశిక్షణ కలిగిన పార్టీ అని నాయకులకు గుర్తు చేశారు.

ఇదే చేరికలు నియోజకవర్గ వ్యాప్తంగా ఉంటాయని రానున్న కాలంలో ధర్మవరం నియోజవర్గంలో పార్టీని మరింత బలోపేతనం చేస్తామని ఆయన అన్నారు. అనంతరం బాధితులకు భరోసానిస్తూ మండలంలోని వివిధ అనారోగ్య కారణాలవల్ల బాధింపబడిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ, మండల బిజెపి సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప, ధర్మవరం బిజెపి మాజీ ఇంచార్జ్ కావేటి మల్లికార్జున, నెట్టెం రామకృష్ణ, బోయపాటి చంద్రశేఖర్, ధరూరు ఓబుల్ నాయుడు, బొంతల ఉజ్జినప్ప, వడ్డే తిరుపతయ్య, అమర్నాథ్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, జలాలపురం గుర్రప్ప, వడ్డే కాటమయ్య, చల్లా రమేష్, వెంకటగారి పల్లి రమణయ్య, చల్లా రాము, రామలింగం, శ్రీరాములు, వడ్డే గంగయ్య, వడ్డే అశోక్, ముసుకు రామచంద్ర, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ లక్ష్మీ విద్యానికేతన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**రోళ్ల (తెలుగోడు), జనవరి 8 :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవిద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం 2026 సంవత్సరపు నూతన క్యాలెండర్‌ను ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులకు, పాఠశాల శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.




పాఠశాల క్యాలెండరు ఆవిష్కరించిన పాఠశాల యాజమాన్యం

# క్షేత్రస్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 8 :** రెవెన్యూ కార్యాలయాల్లో భూములు, రస్తా సమస్యలను పెండింగ్లో పెట్టకుండా అధికారులు గ్రామాలకు వెళ్లి పరిష్కరించాలని మంత్రి నియోజవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆదేశించారు. గురువారం మండల బిజెపి నాయకులతో కలిసి తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను హరీష్ బాబు సందర్శించారు. రెవెన్యూ కార్యాలయాల్లో పలువురు అధికారులపై ఫిర్యాదులు అందుతున్నాయని రైతుల భూముల విషయం, భూ కొలతల తదితర వాటిపై తమ కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నాయని అధికారులు సమన్వయంతో ఆయా గ్రామాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించేలా చూడాలని సమస్యలు సృష్టించవద్దని హితువు పలికారు. ఈ



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న హరీష్ బాబు



బిజెపి నాయకులతో కలిసి తహసిల్దార్ కార్యాలయంలో సమస్యలను చర్చిస్తున్న హరీష్ బాబు

సందర్భంగా రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య మండల కేంద్రమైన బత్తలపల్లి లో స్మశాన వాటిక స్థలం గురించి హరీష్ బాబు దృష్టికి తీసుకురావడంతో తహసిల్దార్ తో చర్చించి గుర్తించిన ప్రభుత్వ భూమి వివరాలను ఉన్నతాధికారులకు అటు తర్వాత అధికారులు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి స్మశాన వాటికకు స్థలం కేటాయించేలా చూస్తానన్నారు. అంతకు మునుపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్య భోజనం తదితరుల వాటిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేసనపల్లి వెంకట చౌదరి, నల్ల బోయినపల్లి వెంకటేశ్వర రెడ్డి, ధర్మవరం అసెంబ్లీ బిజెపి మాజీ ఇంచార్జ్ కావేటి మల్లికార్జున, ముసుకు రామచంద్ర తదితరులు ఉన్నారు.



కూలీలు చేస్తున్న పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో గంగాధర్ ఏపీఓ మంజునాథ్

## ఉపాధి హామీ పనుల పరిశీలన

ఎంపీడీఓ గంగాధర్, ఎపిఓ మంజునాథ్ ..

**అగళి (తెలుగోడు), జనవరి 8 :** మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఎంపీడీవో గంగాధర్ ఏపీ ఓ మంజునాథ్ పరిశీలించారు. అగళి పంచాయతీ పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన రైతు ఓంకార మూర్తి పొలంలో ఉపాధి హామీ కూలీలు చేస్తున్న బౌండ్రి ట్రంచ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో ముచ్చటించారు. ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్ ను కూలీల శాతాన్ని పెంచుకోవాలని సూచించారు. కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణపు పనులు చేసి రోజు సగటు కూలీని పొందాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్‌తో పాటు కూలీలు చిగనాగప్ప,నాగరాజు, తదితరులు పనిచేస్తున్నారు



కూలీలు చేస్తున్న పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో గంగాధర్ ఏపీఓ మంజునాథ్

## ముండాడి కొండలో చిరుతపులి కలకలం

పాడిఆవుపై దాడి..

**రోళ్ల (తెలుగోడు), జనవరి 8 :** రోళ్ల రెవెన్యూ గ్రామం పరిధిలోని హెుట్టెబెట్ట (హ్యాబిటేషన్) వద్ద బుధవారం సాయంత్రం చిరుత పులి మూడు సంవత్సరాల వయసు ఉన్న పాడి ఆవుపై దాడి చేసిందని రైతు ప్రకాష్ అటవీశాఖ అధికారులకు పిర్యాదు చేశారు. కొన్ని రోజులుగా ప్రకాష్ తన రెండు పాడి ఆవులను ముండాడి కొండకు మేత కోసం తోలుకు వెళ్తున్నాడు. బుధవారం సాయంత్రం ఇంటికి ఒక ఆవు మాత్రమే వచ్చింది. రాత్రి పలు ప్రాంతాల్లో వెదికినా కనిపించక పోవడంతో మిన్నకుండిపోయాడు. తెలిపారు. బుధవారం ఉదయం మేతకు తీసుకొని వెళ్లిన ప్రాంతంలో పరిశీలించగా ఆవు చనిపోయి కనిపించింది. సగానికి పైగా ఆవు కళేబరం కనిపించడంతో రైతు అటవీశాఖ బీట్ ఆఫీసర్ సంజీవరాయుడికి సమాచారం ఇచ్చారు. సంజీవరాయుడు వెటర్నరీ అసిస్టెంట్ శశికుమార్‌తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పాడి ఆవును చంపి తిన్న చిరుతపులి జాడను గుర్తించారు. అక్కడే పోస్టుమార్టం చేసి కళేబరాన్ని దహనం చేశారు. సుమారు 40 వేలు రూపాయలు దాక నష్టం జరిగిందని రైతు ప్రకాష్ తెలిపారు.



చిరుత కాలి గుర్తులు



చిరుత తిన్న పాడి ఆవు కళేబరాన్ని పరిశీలిస్తున్న అధికారులు

## నేడు బెళుగుప్ప మండల సాధారణ సర్వసభ్య సమావేశం

**బెళుగుప్ప (తెలుగోడు), జనవరి 8:** బెళుగుప్ప ఎంపీడీవో కార్యాలయంలో నేడు శుక్రవారం ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మనారాయణ పేర్కొన్నారు. కావున మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు సర్పంచులు ప్రజా ప్రతినిధుల తో పాటు వివిధ శాఖల మండల అధికారులు అందరూ పాల్గొని ప్రజా సమస్యలను పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## 30 వక్కచెట్లు అగ్నికి అహుతి

*డ్రిప్ పరికరాలు దగ్ధం ..*

*రూ. 30 వేలు నష్టం జరిగిందని రైతు ఆవేదన..*

**రోళ్ల (తెలుగోడు), జనవరి 8 :** మండలంలోని కొత్తపాళ్యం గ్రామంలో రైతు సన్నమారప్పకు చెందిన వక్క తోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు.. దీంతో మూడేళ్ల వయస్సు గల 30 వక్క చెట్లు, 600మీటర్ల లేటరల్ పైపు కాలి బడిదయ్యాయని రూ.30 వేలు నష్టం జరిగిందని రైతు తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రైతు సన్నామారప్ప కోరారు. రానున్న వేసవిలో తోటలు పక్కన ఉన్నా బీడు భూములకు గుర్తు తెలియని వ్యక్తులు అగ్గి రాజేసే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా వుంది.



కాలిన వక్క చెట్లు. కాలిపోయిన డ్రిప్ పరికరాలు



టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన దృశ్యం

# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 8 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు గురువారం ఎస్టీయూ ఆధ్వర్యంలో పదో తరగతి స్టడీ మెటీరియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాముడు, ఎస్టీయూ రాష్ట్ర పూర్వపు ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదో తరగతి స్టడీ మెటీరియల్ ను నిష్ణాతులచేత తయారు చేయించడం జరిగిందన్నారు. గత పరీక్షల్లో ఈ మెటీరియల్ నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చాయని తెలిపారు. ఈ మెటీరియల్ ను ఉపయోగించుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి తీసుకురావాలని కోరారు. అలాగే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్టీయు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు నాగరాజు, నాయకులు రాజశేఖర్, లక్ష్మనారాయణ నాయక్, లక్ష్మయ్య, ఉపాధ్యాయులు శ్రీనాథ్ రెడ్డి, శివ నాగజ్యోతి, రమేష్, ఉరుకుందు, గణేష్, బసవరాజు, శ్రీనివాసులు, నాగప్రసాద్, రామాంజనేయులు, కృష్ణ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన దృశ్యం

# యాగంటి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

*దేవాదాయశాఖ మంత్రి ఆనంతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భేటీ*

**అమరావతి (తెలుగోడు), జనవరి 8 :**
నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. సచివాలయంలోని 2 వ బ్లాక్ లో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో మంత్రి బీ సీ జనార్ధన్ రెడ్డి సమావేశమయ్యారు. బనగానపల్లె నియోజకవర్గంలోని గొప్ప శైవ ఆధ్యాత్మిక క్షేత్రమైన యాగంటిఆలయానికి, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే భక్తులకు అన్ని విధాలు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన ఆవశ్యకతపై మంత్రులు ఇరువు చర్చించారు. ఈ సందర్భంగా యాగంటి ఆలయంకు వచ్చే భక్తులకు వసతి సదుపాయం కల్పించేందుకు వసతి భవనాలు నిర్మించాలని ఆనం రామానారాయణ రెడ్డి దృష్టికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీసుకొచ్చారు.. అలాగే ఏడాదికి దాదాపు 5 లక్షల వరకు లడ్డూ ప్రసాదం భక్తులు తీసుకెళ్తున్న క్రమంలో లడ్డూ పోటు భవనం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే దేవాలయంలో దాదాపు 208 మెట్లు ఉన్న క్రమంలో వృద్ధులు, వికలాంగులు ఎక్కడానికి ఇబ్బంది పడుతున్న క్రమంలో వారికి అనుకూలంగా ఉండేలా ర్యాంప్, లిఫ్ట్ వంటివి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అలాగే ఆలయంకు పర్వదినాల్లో పెద్ద ఎత్తున భక్తులు వచ్చే క్రమంలో క్యూలైన్లు, భక్తుల కోసం అన్నదాన సత్రాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను దేవాదాయ శాఖ మంత్రికి వివరించారు. గతేడాది డిసెంబర్ నాటికి యాగంటి ఆలయంలో స్వామి వారి నిధులు రూ. 3.90 కోట్లు ఉండగా, అందులో రూ. 1.5 కోట్లు ఫిక్స్ డ్ డిపాజిట్లు చేయగా, ఇంకా దాదాపు 2.50 కోట్ల నిధులు అందుబాటులో ఉన్న క్రమంలో ఆ నిధులును ఆలయ మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించుకునే వెసులుబాటు కల్పించాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డిని, ఆర్ ఢ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కోరారు. శాఖ అధికారులతో చర్చించి అందుకనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. యాగంటి ఆలయం కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉన్న క్రమంలో ఆలయ అభివృద్ధికి తలెత్తుతున్న సమస్యలను సైతం ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీసుకొచ్చారు. ముఖ్యంగా పురావస్తు శాఖ కఠిన నిబంధనలు ఆలయ అభివృద్ధికి నిరోధకంగా మారుతున్నాయని తెలియజేశారు.

# జ్యోతిరావు పూలే దంపతుల సేవలు మరువలేనివి

## కేజీబీవీలో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలు ఆవిష్కరణ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 8 :**
విద్యాభివృద్ధికి జ్యోతిరావు పూలే దంపతులు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని మాజీ ఎంపీపీ, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, బీసీ సంక్షమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళా వేదిక అధ్యక్షులు విజయలక్ష్మ స్పష్టం చేశారు. గురువారం పెద్దకడబూరు గ్రామంలోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపల్ రుక్సానా పర్వీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతి రావు పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు



కేజీబీవీలో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ

మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులుగా జ్యోతి రావ్ పూలే, భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పూలే జీవితాలు అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. అలాగే కేజీబీవీలో టెన్త్ చదువుతున్న బాలికలు అన్ని సబ్జెక్టులను కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, తద్వారా మంచి ఫలితాలు సాధ్యమవుతాయని హితవు పలికారు. అనంతరం కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో అమలవుతున్న భోజన సదుపాయాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ అమలుపై బాలికలను అడిగి తెలుసుకున్నారు. మెనూ తప్పనిసరిగా పాటించాలని ఎస్ఓ రుక్సానా పర్వీన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.





జ్యోతి రావ్ పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం. కేజీబీవీలో భోజన వసతిని పరిశీలిస్తున్న దృశ్యం



# సమాచార శాఖకు నూతన వీడియో కెమెరాలు పంపిణీ

*మంత్రి పార్థసారథి*

**అమరావతి (తెలుగోడు), జనవరి 8 :**
సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా సమాచార శాఖ ఉద్యోగులు పనిచేయాలని సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. ఏపీ సచివాలయంలోని ప్రచార విభాగంలో సమాచార శాఖకు నూతన వీడియో కెమెరాలను మంత్రి పార్థసారథి గురువారం అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ సమాచార శాఖ ఉద్యోగులు నాణ్యమైన ప్రచారాలు చేయడానికి అవసరమైన అత్యాధునిక వీడియో కెమెరాలను అందించడం జరిగిందని, సాంకేతికంగా అత్యుత్తమ క్వాలిటీ ప్రచారాలు అందించేందుకు ఈ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. టెక్నలజీలో వేగంగా మార్పులు వస్తున్నాయని, ఆ వేగాన్ని అందిపుచ్చుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అందుకనే సిబ్బందికి సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా అత్యాధునికమైన కెమెరాలు అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ఉన్న కెమెరాలకు అదనంగా ఇప్పుడు కొత్తగా కొనుగోలు చేసిన కెమెరాలతో మంత్రుల పర్యటనలు, జిల్లా కలెక్టర్ల పర్యటనలు, వీవీఐపీ, విఐపీ పర్యటనలు కవరేజికి వినియోగించుకోవాలన్నారు. 20 సోనీ పీఎక్స్ డబ్ల్యూ జడ్ 90 వి కెమెరాలను అధికారులకు మంత్రి చేతుల మీదుగా అందచేశారు. అతి త్వరలోనే అవసరమైన కంప్యూటర్ లు, 4 జి కిట్లను కూడా సమాచార శాఖకు సమకూర్చనున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో సమాచార శాఖ డైరక్టర్ కె. ఎస్. విశ్వనాథన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్టీఫెన్ హాకింగ్ జయంతి వేడుకలు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 8 :**
పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్టీఫెన్ హాకింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీఫెన్ హాకింగ్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ స్టీఫెన్ హాకింగ్ జీవితం మానవ జాతికి ఆదర్శమని, నేటి విద్యార్థులు స్టీఫెన్ హాకింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించాలన్నారు. అలాగే జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ "స్టీఫెన్ హాకింగ్



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ



స్టీఫెన్ హాకింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

శరీరం మొత్తం సచ్చుబడిపోయినా ఒక్క మెదడు చురుకుగా పనిచేస్తుండడం వలన విశ్వాంతరాలను శోధించాడు అని, శరీర అంగాలు సరిగా పనిచేస్తున్నా నేటి యువత మరింత క్లిష్టమైన విషయాలను శోధించవచ్చని స్టీఫెన్ హాకింగ్ జీవితం మనకు గుణపాఠం చెబుతుందని తెలిపారు. స్టీఫెన్ హాకింగ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తి అని, యువత తమకు ఇష్టమైన రంగాలలో కష్టించి పనిచేయడం వల్ల అద్భుతమైన విజయాలను సాధిస్తారని, ఈ విజయాలు అటు వ్యక్తిగతంగానే కాక సమాజాభివృద్ధికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడుగురు జూదరుల అరెస్ట్

*రూ. 31,450 స్వాధీనం..*

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 8 :**
ఎడ్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వంకాయలపాడు గ్రామ శివారు ప్రాంతంలో అక్రమంగా జూదం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎడ్లపాడు ఎస్ఐ టి శివరామకృష్ణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. దాడిలో జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.31,450 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఈ శివరామకృష్ణ మాట్లాడుతూ ఘటనకు సంబంధించి చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని తెలిపారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా జూదం వంటి నేరాల్లో ఎవరూ పాల్గొనరాదని ప్రజలకు సూచించారు. అలాగే గ్రామాలలో ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం లభించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు. పోలీసులు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.







ఆదోని జిల్లా సాధన కోసం కొనసాగుతున్న రిలే దీక్షల్లో మాట్లాడుతున్న నాయకులు

# ప్రభుత్వం స్పందించకపోతే గుణపాఠం తప్పదు

## ఆదోని జిల్లా సాధన కోసం కొనసాగుతున్న రిలే దీక్షలు..

**ఆదోని (తెలుగోడు), జనవరి 8 :**
ఆదోనిని జిల్లా చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత 54 రోజులుగా వివిధ సంఘం వారు విప్లవకారులు విద్యార్థి సంఘాల రిలే నిరాహార దీక్ష చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరం అని సామాజిక విశ్లేషకులు న్యాయవాది జర్నలిస్టు డాక్టర్ జి నల్లారెడ్డి అన్నారు.. ఇక్కడ అన్ని రకాల భౌగోళిక వసతులు ఉన్నాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తక్షణమే ఆదోని జిల్లా చేయాలని అన్నారు. లేని పక్షంలో ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో చాలా ఇబ్బంది పడుతుందని, ప్రజలు గుణపాఠం తెలుపుతారని చెప్పారు . రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు , విశ్రాంతి ఉపాధ్యాయులు కృష్ణమూర్తి,విప్లవ సంఘ నాయకులు కోదండ మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ప్రతిపక్షలు కూడా ముకుమ్మడిగా ఈ దీక్షకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎన్ని



మాట్లాడుతున్న సీనియర్ జర్నలిస్టు తెలుగు ఈరన్న



దీక్ష శిబిరంలో పాల్గొన్న వారికి నిమ్మరసం ఇస్తున్న దృశ్యం

రోజులైనా ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆమె వచ్చేవరకు దీక్షను కొనసాగించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. నటరాజ్ స్వామి, చెన్న బసప్ప శిబిరాన్ని సందర్శించి రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలియజేశారు. వెంటనే ప్రభుత్వం ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని, ఆదోని జిల్లా ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని నొక్కివక్కానించారు.
సీనియర్ జర్నలిస్టు తెలుగు ఈరన్న శిబిరాన్ని సందర్శించి దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలియజేశారు. ఆదోని జిల్లా కావాలంటే ఏ ఒక్కరో కొద్దిమందో చేస్తే సాధ్యం కాదని ఈ విషయం పట్ల ముఖ్యంగా ఇంత కాలం ఇక్కడ ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు నేడు ఉన్న ఎమ్మెల్యే మిగతా రాజకీయ నాయకులు , మిగతా పదవి అనుభవించిన వారు ప్రతిపక్షల వారు ప్రతి ఊరువాడ 5 నియోజక వర్గాల వారు కలిసికట్టుగా పోరాడితే తప్ప ఆదోని జిల్లా కావడం సాధ్యం కాదన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఆదోని జిల్లా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేకపోతే ఇక్కడి ప్రజలు చాలా తెలివైన వారని, వచ్చే ఎన్నికల్లో తగు రీతిగా గుణపాఠం చెబుతారని అన్నారు.

# రైతుల గౌరవాన్ని కాపాడిన సీఎం చంద్రబాబు

## టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 8 :**
ముఖ్యమంత్రి చంద్రబాబు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతన్నలకు అందజేసి వారి గౌరవాన్ని కాపాడారని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో వీఆర్వో విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలపై తన అబ్బమ్మ సొత్తుగా ఆయన



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి



కూటమి ప్రభుత్వం జారీ చేసిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలతో టీడీపీ నాయకులు

ఫోటో ముద్రించుకొని రైతులను అగౌరవ పరచారని, దీంతో గత ఎన్నికల్లో రైతాంగం 11 సీట్లకే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేసి వారి గౌరవాన్ని కాపాడారని తెలిపారు. సీఎం చంద్రబాబు నిర్ణయం రైతులు తల ఎత్తుకొనేలా చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలోని రైతులందరూ వీఆర్వోకు సహకారించి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, రంగన్న, పెద్దయ్య, శేషాద్రి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# చెత్త ఇస్తే.. నిత్యావసర సరుకులు

## 'స్వచ్ఛ రథం' వినూత్న కార్యక్రమం.. ఎంపీడీవో సుబ్బారెడ్డి ..

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 8 :** గ్రామ పారిశుధ్యంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, మన గ్రామ పంచాయతీ 'స్వచ్ఛ రథం' అనే వినూత్న కార్యక్రమాన్ని దువ్వూరు మండలంలో ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. ప్రజల నుంచి పొడి చెత్త సేకరించి, దానికి బదులుగా నిత్యావసర వస్తువులను పంపిణీ చేసే ఈ పథకం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోందని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రజల వద్ద ఉన్న పాత ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, పాల ప్యాకెట్లు, పేపర్లు, ఇనుము, మందు బాటిళ్లు వంటి వస్తువులను స్వచ్ఛ రథం సిబ్బంది సేకరిస్తారన్నారు. వాటికి బదులుగా సమాన విలువ కలిగిన కొబ్బరి నూనె, సర్ఫ్, సబ్బులు, టీ పొడి, కాఫీ ప్యాకెట్లు, పేస్టులు, పెన్నులు, పెన్సిళ్లు, గోధుమపిండి, కందిపప్పు వంటి నిత్యవసర వస్తువులను అక్కడికక్కడే అందజేస్తారని ఆయన పేర్కొన్నారు. చెత్త నుండి సంపద' సృష్టించడమే కాకుండా, గ్రామాల పరిశుభ్రతను కాపాడటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. 17వ తేదీ నుండి మీ గ్రామానికి వచ్చే స్వచ్ఛ రథన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో మూలే వెంకటరమణారెడ్డి మరియు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో సుబ్బారెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

# భూ హక్కు పత్రాలతో అన్నదాత ఆనందం

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ..

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 8 :** పుట్లూరు మండలం, సూరేపల్లి గ్రామంలో రాజముద్రతో కలిగిన భూ హక్కు పాస్ పుస్తకాలను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 2026-నూతన సంవత్సర కానుకగా రైతులకు ప్రభుత్వ రాజముద్ర కల్గిన పాస్ పుస్తకాలు ఇవ్వటం పట్ల రైతుల ముఖంలో ఆనందంవెల్లి విరుస్తున్నదని పేర్కొన్నారు.

రెవెన్యూ సంబంధిత సమస్యలు ను తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ను పంపిణీ చేయడమైనదని తెలిపారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన చివరకు గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో కూడా ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పాసుపుస్తకాలు పంపిణీ చేశారని కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటాల కోసం రైతుల పాసుపుస్తకాల మీద రైతు పొలాల్లోని సర్వే రాళ్ల మీద తన బొమ్మను వేసుకొని వేలకోట్ల ప్రభుత్వం వృధా చేశారని తెలిపారు. ప్రచార ఆర్భాటాలకు దుర్వినియోగం చేసిన ప్రభుత్వ సొమ్మును గ్రామాల అభివృద్ధి కొరకు ఎందుకు వాడలేదని ప్రశ్నించారు.



పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్న దృశ్యం

# బద్వేల్ వైసీపీలో వర్గ పోరు!

## నల్లేరు విశ్వనాథ రెడ్డి వర్గం అసంతృప్తి.. అధికశాతం జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు విశ్వనాధ రెడ్డికే మద్దతు..



**బద్వేల్ (తెలుగోడు), జనవరి 8 :** బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డిని బద్వేల్ నియోజకవర్గం సమన్వయకర్తగా నియమిస్తారని ఆయన వర్గం ఎంతో ఆశపడుతోంది. కానీ అధిష్ఠానం అదనపు సమన్వయకర్తగానే కొనసాగిస్తూ ఉండడంతో వారు జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీ అధిష్టానవర్గం 2024 ఎన్నికలలో విశ్వనాధుని నియమించింది అప్పటినుంచి నేటికీ ఆ పదవితోనే ఆయన సరిపుచ్చుకోవాల్సి వస్తోంది. అదనపు సమన్వయకర్తగా వ్యవహరిస్తూ పార్టీ అదేశాలను పాటిస్తూ, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటున్నారు. తన కుటుంబానికి సమన్వయకర్తగా పూర్తి బాధ్యతలు ఇవ్వాలని ఎమ్మెల్సీ డీసీగోవింద్ రెడ్డి అధిష్టానానికి విన్నవించుకోగా సమన్వకర్తగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో బద్వేల్ నియోజకవర్గంలో విశ్వనాథరెడ్డి వర్గం అసంతృప్తితో భగ్గుమంటోంది. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మండల అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధిక శాతం సమీప బంధువులు సైతం విశ్వనాథరెడ్డి కే మద్దతు తెలియచేస్తున్నట్లు తెలుస్తోంది. వైసీపీ అధిష్టానం విశ్వనాథరెడ్డిని బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త గా నియమించినా అందుకు సుముకుత వ్యక్తం చేయడం లేదన్నట్లు తెలుస్తోంది. అయినా నియోజకవర్గంలో ఆయన పార్టీ నేతలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. అయితే అదిష్టానం నియమించడంతో బాధ్యలు నిర్వహిస్తున్న డిసి గోవింద్ రెడ్డికి వయస్సు మీద పడడంతో ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై కార్యకర్తలను సైతం పేరు పెట్టి పిలవలేని పరిస్థితుల్లోకి వెళ్లారని తొందరలో పదవీకాలం ముగుస్తుండంతో విశ్వనాధ రెడ్డికి ఇన్చార్జిగా పూర్తి కాలం పనిచేసే అవకాశం ఉంటుందని ఆశించినా అధిష్టానం నిర్ణయం ఆయనకు ఇబ్బంది కరంగా మారింది. అధిష్టానం ఎప్పుడు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో రాబోయో ఎన్నికలలో ఎవరికి సీటు కేటాయిస్తారో అన్న ఆందోళనలో నేతలు ఉన్నారు. బద్వేల్ ఇన్చార్జి మార్పు చేయని పక్షంలో వైసీపీలో అసంతృప్తి రగులుతుంది. అధిష్టానం ఎప్పుడు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియక అయోమయంలో నేతలు ఉన్నారు.



# బి.టి. కళాశాలను యూనివర్సిటీగా మారుస్తామన్న హామీ ఏమైంది

## బహుజన యువసేన పునీత్ ఆగ్రహం.

**మదనపల్లి (తెలుగోడు), జనవరి 8 :** బి.టి. కళాశాలను యూనివర్సిటీగా మారుస్తామన్న హామీ ఏమైందని బహుజన యువసేన పునీత్ అన్నారు. మదనపల్లిలోని బహుజన యువసేన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు పునీత్ కుమార్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం , బి.టి. కళాశాల ట్రస్ట్ సభ్యుల తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా బి.టి. కళాశాలను యూనివర్సిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారని, కానీ నేడు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. యూనివర్సిటీగా అభివృద్ధి చేయాలంటే కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం, నిపుణులైన బోధనా సిబ్బందిని నియమించడం, ఉన్న మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలన్నారు. కానీ, అందుకు భిన్నంగా జిల్లా కేంద్రం పేరుతో కళాశాల భవనాలను, ఆస్తులను ప్రభుత్వ కార్యాలయాలకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. ఎలాంటి ముందస్తు ప్రకటనలు లేదా పత్రికా ప్రకటనలు లేకుండా కళాశాల భవనాలను ప్రభుత్వానికి అప్పగించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని పునీత్ కుమార్ ఆరోపించారు. ప్రైవేట్ కళాశాలలతో ట్రస్ట్ సభ్యులు కుమ్మక్కై, ఈ చారిత్రాత్మక కళాశాలను మూసివేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు,జిల్లా కేంద్రమైన మదనపల్లిలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ఉన్న ఏకైక చారిత్రాత్మక ఎయిడెడ్ కళాశాల (బి.టి. కాలేజ్)ను కూడా ఇలా నిర్వీర్యం చేయడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం కళాశాలను వెంటనే యూనివర్సిటీగా మార్చే ప్రక్రియను ప్రారంభించాలని పునీత్ కుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులు మరియు ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎం నాయకులు జిలాని భాష, ఆది, శశి కుమార్, సాయికుమార్, వినయ్, కర్ణ, జగదీష్, రాజు, నాగరాజ, శివారెడ్డి, బ్రహ్మ, తదితరులు పాల్గొన్నారు .



మాట్లాడుతున్న బహుజన యువసేన పునీత్


మదనపల్లె అన్నమయ్య జిల్లా ఎస్పీగా నియమితులైన ధీరజ్ కనుబెల్లిని కలిసిన ఏపిఎస్‌యుఎఫ్ నాయకులు ప్రణయ్, మహేష్ , జగదీశ్, చాణుక్య , ఇలియాజ్ , సంతోష్ , శ్రీధర్ , మోతీ

# మోర్ల నాగభూషణమ్మకు నివాళులు

## వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి..

**బుచ్చిరెడ్డిపాలెం (తెలుగోడు), జనవరి 8 :** వైసీపీ మున్సిపల్ విభాగం నెల్లూరు ప్రధాన కార్యదర్శి మోర్ల భరత్ మాతృమూర్తి, 18వార్డు కౌన్సిలర్ మోర్ల జయంతి అత్తగారైన మోర్ల మోర్ల నాగభూషణమ్మ ఇటీవల మృతి చెందారు. బుచ్చి మున్సిపాలిటీ పరిధిలోని వారి స్వగృహంలో గురువారం జరిగిన వెల్లి నాగభూషణమ్మ ఉత్తరక్రియల్లో మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్ రెడ్డి తోపాటు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఎల్ డి ఏ ఛైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అనిల్ బాబు ,జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి,కన్వీనర్లు షేక్ షాహుల్ ,చెర్లో సతీష్ రెడ్డి,కాటంరెడ్డి నివీన్ రెడ్డి, అత్తిపల్లి అనూప్ రెడ్డి మరియు వైసీపీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఉన్నారు.


మోర్ల నాగభూషణమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్


మోర్ల నాగభూషణమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ విధానం

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..

**నెల్లూరు (తెలుగోడు), జనవరి 8:** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేసి ఎన్నిల నాటి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేశాంని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేసే కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలం లేగుంటపాడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కోవూరు మండలానికి సంబంధించి 2, 424 పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాను ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం అన్నదాతల పాలిట శాపంగా తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రాష్ట ప్రభుత్వ రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల భూములకు సిఎం చంద్రబాబు నాయుడురైతుల భూములకు భద్రత కల్పించారన్నారు. అత్యాధునిక సాంకేతికతో రూపొందించిన పట్టాదార్ పాస్ బుక్ పై గల క్యు ఆర్ కోడ్ స్కాన్ చేసి భూమి వివారాలు తెలుసుకోవచ్చని సర్వే నెంబర్లు, పేర్లలో ఏవైనా పొరపాట్లు దొర్లి వుంటే సరిదిద్దుకోవచ్చు అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక దశాబ్దాల తరబడి పూడికలు తీయని కాలువలను కొన్ని ప్రభుత్వ పరంగాను మరికొన్ని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా బాగు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించామన్నారు.గతమెన్నడు లేనివిధంగా గిట్టుబాటు ధర కల్పించి,ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో రైతుల ఖాతాలలో హమాలీ కూలీలతో సహా వేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మూడు విడతలుగా 7 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేసి సన్నకారు రైతులను ఆదుకున్నాంమన్నారు. రైతుల అవసరాలను గుర్తించి యూరియా పంపిణి చేయడంలో వ్యవసాయశాఖ అధికారులు చూపిస్తున్న చొరవను ఆమె అభినందించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల కాలంలో అమలు చేసిన అన్నదాత సుఖీభవ, తల్లికివందనం, మత్స్యకార భరోసా,స్త్రీశక్తి తదితర సంక్షమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు.

గత ఐదేళ్లలో తట్టెడు మట్టికి నోచుకోని గ్రామీణ ప్రాంత రోడ్ల దుస్థితికి నేటికీ ఎంతో మార్పు వుందన్నారు.కూటమి ప్రభుత్వ 19 నెలల పాలనలో 14 లక్షలతో సిసి రెండు సిసి రోడ్ల నిర్మాణం పూర్తయిందని 32 లక్షలతో తాగునీటి అవసరాల కోసం నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ దశలో ఉందన్నారు. 80 లక్షలతో లేగుంటపాడు జమ్మిపాలం లింక్ రోడ్డు నిర్మాణం, 36 లక్షలతో లేగుంటపాడులో విలేజ్ హెల్త్ సెంటర్ నిర్మాణాలు త్వరలోనే చేపట్ట బోతున్నామన్నారు. 65 లక్షలతో 15 వ ఆర్ధిక సంఘ, ఎంపి లాడ్స్, జాతీయ ఉపాధి హామి నిధులతో చేస్తున్న రోడ్లు, కల్వర్టులు మరియు డ్రైన్ల నిర్మాణాలు చేపట్టబోతున్నట్టుఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిప్రకటించారు.ఈ కార్యక్రమంలో కోవూరుతహశీల్దార్ సిహెచ్. సుబ్బయ్య , పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి,ఎంపీపీ తుమ్మల పార్వతిలతో పాటు సర్పంచ్లు, ఎంపీటీసీలు స్థానిక టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ ఇంచార్జీలు పాల్గొన్నారు.


రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి


పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

# కూటమి ప్రభుత్వంలో 'రాజముద్ర'తో రైతుల హక్కుల పరిరక్షణ

## రైతుల సంక్షమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన .. ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ..

**శింగనమల (తెలుగోడు), జనవరి 8 :** శింగనమల మండలం పెరవళి గ్రామంలో "మీ భూమి – మీ హక్కు" ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని రైతులకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి రాగానే చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొనివచ్చారు.ప్రచార యావతో పాస్ బుక్ లపైనా, సర్వే రాళ్లపైనా జగన్ రెడ్డి తన బొమ్మను వేసుకుని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. 2024 ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టాదారు పాస్ బుక్ లపై రాజముద్ర వేసి రైతుల హక్కులు పరిరక్షంచామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు స్పష్టం చేశారు.

జగన్ అయిదేళ్ల అసమర్థ, ప్రచార యావ పాలనలో ప్రజాధనం దుర్వినియోగమైందని మండిపడ్డారు. పట్టాదారు పాస్ బుక్ లపైనా, సర్వే రాళ్లపైనా తన బొమ్మలు, ప్రభుత్వ కార్యాలయాలపైనా వైసీపీ రంగులు వేసుకుని ప్రజల సొమ్మును ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేసిన ఘనుడు జగన్ అని అన్నారు. చివరికి జంతువుల కొమ్ములకు, సమాధులకు కూడా వైసీపీ రంగులు వేసుకున్న దౌర్భాగ్య పరిస్థితిని గుర్తు చేశారు.జగన్, వైసీపీ పార్టీ నాయకులు యథేచ్ఛగా భూ ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. జగన్ అంటేనే కుంభకోణాలని విమర్శించారు. ఇష్టారాజ్యంగా రీ సర్వేలు చేయడం వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రతి చోట అనేక రెవెన్యూ సమస్యలు గురించి ప్రజలు అర్జీలు అందజేశారని అవన్నీ కేవలం జగన్ రిసర్వ్ పేరుతో చేసిన భూ కబ్జాలకు సంబంధించిన అర్జీలేనని గుర్తు చేశారు.రైతే రాజు,రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే నమ్మకంతో కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు తెలియజేశారు.


పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రావణి శ్రీ


రమణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రసన్న

# రమణారెడ్డికి నివాళులు

## మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డి ..

**ఇందుకూరుపేట (తెలుగోడు), జనవరి 8:** ఇందుకూరుపేట మండలం, ముదివర్తిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు ఎద్దుల సునీల్ రెడ్డి పెదనాన్న ఎర్రంరెడ్డి రమణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ముదివర్తిపాలెంలోని వారి నివాసంలో గురువారం జరిగిన రమణారెడ్డి ఉత్తరక్రియల్లో మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొన్నారు. రమణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్ రెడ్డి తో పాటు వైసీపీ రైతు విభాగంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి మావులూరు శ్రీనివాసులురెడ్డి,ఏపీ ఎల్ డి ఏ ఛైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం



ఆలదపల్లిలో సమావేశమైన టిడిపి నాయకులు

## ఆలదపల్లిలో టిడిపి నాయకుల ప్రత్యేక సమావేశం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 8 :**
మండలపరిదిలోని ఆలదపల్లి గ్రామంలో గురువారం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి ఉపాధ్యక్షలు నరసింహమూర్తి మాట్లాడుతూ నాయకులు అందరూ కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి మరియు పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల దృష్టి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి కావలసిన పనులు చేపట్టడానికి కృషి చేస్తామని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఐకమత్యంగా పార్టీ కోసం విభేదాలను పక్కనపెట్టి పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు అందరూ ఐకమత్యంగా తమ గ్రామానికి కావలసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి ఐకమత్యంగా పార్టీ కోసం పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి,మాజీ సర్పంచులు పాండురంగప్ప, చంద్రప్ప, పంచాయతీ టిడిపి కన్వీనర్ యంజారప్ప, మాజీ టిడిపి కన్వీనర్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ లు నరసింహప్ప,మంజునాద్, ముద్దరాజు, మాజీ డీలర్ ముద్దన్న, డీలర్ దేవరాజు, శివకుమార్, ముత్తి, జయన్న, శ్రీనివాస్, బూతన్న,వెంకటేశప్ప తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు




కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

## ఇది రైతు పక్షపాతి ప్రభుత్వం

### ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి (తెలుగోడు), జనవరి 8 :**
రైతులకు ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి చంద్రబాబు అదుకుంటున్నారని.. ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలో ఆమె కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ వ్యవసాయశాఖల అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేరుశెనగకు అంతర పంటగా, ప్రత్యామ్నాయ పంటగా జిల్లాలో కంది పెద్ద ఎత్తున సాగు చేశారన్నారు. అయితే ఈసారి మార్కెట్లో ధరలు తగ్గడం వలన ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ ఏడాది మండలంలో 8,044 ఎకరాలు కంది పంట సాగు చేయగా.. ఇప్పటి వరకు 298మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వీరందరి వద్ద నుంచి ఎకరాకు గరిష్టంగా నాలుగు క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. గత ఏడాది ధర రూ.7550 ఉండగా..ఇప్పుడు రూ.8044లతో కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. మార్క్ ఫెడ్ ద్వారా కందిని సేకరిస్తున్నట్టు తెలిపారు. అధికారులు సూచించిన విధంగా కందిని రైతులు సిద్ధం చేసుకుని తీసుకురావాలన్నారు. నిబంధనల పేరుతో రైతులను ఎవరూ ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు ఎక్కడా పంట నష్టపోకుండా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే అనేక రకాల పంటలకు మద్దతు ధరతో కొనుగోలు చేసినట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు.



కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత





సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రతాపరెడ్డి. సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు. అధికారులు

# ప్రజా ప్రతినిధులకు గౌరవం లేదు..
# గౌరవ వేతనం లేదు...

## యాడికి మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యుల నిలదీత..

**యాడికి (తెలుగోడు), జనవరి 8 :**
యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొంబాయి ఉమాదేవి. ఎంపీడీవో వీర రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖ అధికారులు గత మూడు నెలల నుండి జరిగిన అభివృద్ధి పనులు జరగబోయే పనులపై వివరించారు. ఈ సమావేశంలో తాగునీటి పరిశుద్ధం. పశువు పోషణ. వ్యవసాయం. గ్రామీణ ఉపాధి హామీ పథకం. స్త్రీ శిశు సంక్షమ. వెలుగు. విద్యుత్. వైద్యం ఆరోగ్యం, డబ్ల్యు ఎస్ పనులు. గృహ నిర్మాణం. హార్టికల్చర్, విద్య తదితర అధికారులు వివరించారు. అంగన్వాడి సూపర్వైజర్ శంషాద్ బేగం వివరిస్తుండగా తూట్రాళ్లపల్లి సర్పంచ్ సంజీవ రాయుడు ఇద్దరు ఆడపిల్లలు ఉంటే డబ్బులు వేస్తామన్నారు వారికి పెళ్లిళ్లు కూడా అయ్యాయని ఇంతవరకు చాలామందికి రాలేదని వారు ప్రశ్నించారు. సూపర్వైజర్ శంషాద్ బేగం తెలుపుతూ వారు ఇచ్చిన బాండ్ తేదీలో పూర్తి అయిందా లేదా చూసి అలా అయ్యి ఉంటే తీసుకొని వస్తే అధికారులు దృష్టికి తీసుకొని వెళ్తానని తెలిపారు. తహసిల్దార్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని సర్వే చేసిన వాటిలో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న అన్నారు. ఎంపీటీసీ నాగరాజు మాట్లాడుతూ అభివృద్ధి పనులలో ప్రజా ప్రతినిధులుగా ఉన్న మాకు సమాచార తెలియకుండా పనులు చేస్తున్నారని ప్రజా ప్రతినిధులకు గౌరవం లేదు అని తెలిపారు. వెంటనే ఎంపీడీవో వీర రాజు ఆయా వీధుల్లో అభివృద్ధి పనులు చేసే సమయంలో ముందుగా ప్రజా ప్రతినిధులకు సమాచారం తెలపాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు. ఎంపీటీసీ నాగరాజు మాట్లాడుతూ అలాగే ఎంపీటీసీలకు. జడ్పిటిసికి దాదాపు రెండున్నర సంవత్సరు నుండి గౌరవ వేతనం కూడా ఇవ్వడం లేదని ఎంపీటీసీ సభ్యులు అధికారులకు తెలిపాడు. సర్పంచులకు దాదాపు



ప్రజా ప్రతినిధులకు గౌరవ వేతనం అందడం లేదంటున్న ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు

సంవత్సరం నుండి గౌరవ వేతనం రావడంలేదని కొందరు సర్పంచులు తెలిపారు. ప్రజా ప్రతినిధులకు గౌరవం లేదు. గౌరవ వేతనము లేదు అని వారు తెలిపారు. ఎంపీడీవో వీర రాజు ఎంపీటీసీలకు గౌరవ వేతనం కోసం 12 లక్షల రూపాయలు అలాగే తిరిగి 8 లక్షల పదివేల రూపాయలు బిల్లులు పెట్టామని ప్రజా ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి. ఎంపీడీవో వీర రాజు. తహసిల్దార్ ప్రతాపరెడ్డి. వైస్ ఎంపీపీ చెన్నప్ప. హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్. ఎంఈఓ కాశప్ప, వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా. అంగన్వాడి సూపర్వైజర్ శంషాద్ బేగం. పశువైద్యాధికారి విజయలక్ష్మ. ఆర్టికల్చర్ అధికారి ఉమాదేవి. ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ఈ దేవకుమార్ . వైద్యులు పరమేశ్వర్. వెలుగు ఏపీఎం చంద్రశేఖర్. ఏపీవో మద్దిలేటి. మండల ఇంజనీర్ వరప్రసాద్. పాటు ఆయా శాఖ అధికారు. సచివాలయ కార్యదర్శులు పంచాయితీ.ఎంపీటీసీలు వెంకట నాయుడు. అవుకు నాగరాజు. చిన్న వెంకట్రాముడు. నాగమణి. రాగుల పార్వతి. సర్పంచులు సంజీవ రాయుడు. ఉప్పలపాడు సర్పంచ్ రామలక్ష్మమ్మ . చిక్కేపల్లి సర్పంచ్ నాగలక్ష్మమ్మ. తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





ప్రజా సమస్యలు లేవనెత్తిన తూట్రాళ్లపల్లి సర్పంచ్ సంజీవ రాయుడు. ప్రజా సమస్యలను ప్రస్తావిస్తున్న ఎంపీటీసీ నాగరాజు



తెలుగుదేశం పార్టీ అనంతపురం నగర అధ్యక్షులుగా ఎన్నికైన సుధాకర్ యాదవ్

## స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్!

**అమరావతి (తెలుగోడు), జనవరి 8 :**
ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడే అవకాశాలు లేక పోలేదని తెలుస్తోంది. ఈ ఎన్నికలు జనగణన పూర్తయిన తర్వాతే జరుగుతాయని మంత్రి నారాయణ సంకేతం ఇచ్చారు. దీంతో ఈ ఏడాది ఎన్నికలు జరిగే అవకాశాలు లేదని, 2027లో జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిని కలిసిన గుత్తి టోర్నమెంట్ నిర్వాహకులు

**గుత్తి తెలుగోడు. జనవరి 8.**
గుత్తి మండల పరిధిలోని స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్లో 9 నుండి జరగనున్న టోర్నమెంట్లో పాల్గొనాలని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డిని ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం గుత్తి ఏరియా ఆర్డిటి క్రికెట్ కోచ్ పి.మహేశ్వర్, ఐ న్యూస్ రిపోర్టర్ శ్రీనివాస్ బాబు, సీనియర్ క్రికెట్ ఆటగాడు రాఘవేంద్రతో పాటు పలువురు అనంతపురంలో మహేశ్వర్ రెడ్డిని కలిసి నాలుగు రోజులపాటు జరగనున్న క్రికెట్ మ్యాచ్లకు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నుండి జరగనున్న క్రికెట్ టోర్నమెంట్స్ కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అయిదు జట్లు తలపడనున్నాయి. కార్యక్రమంలో క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు.



జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డిని ఆహ్వానిస్తున్న గుత్తి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు

## రైతుల సంక్షేమానికి కృషి

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 8 :**
అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి సురేష్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతపురం గుత్తి రోడ్డులోని అనంతపురం మార్కెట్ యార్డ్ లో గురువారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మార్కెట్ యార్డ్ పాలకవర్గ చైర్మెన్ బల్లా పల్లవి సురేష్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన బల్లా పల్లవిని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేకంగా అభినందిస్తూ ఆమెకు పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన నూతన పాలకవర్గం సభ్యులు రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు కోరారు.









జక్కలచెరువులో దస్తగిరి కట్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

## వైభవంగా ధనుర్మాస పూజలు

**అమరాపురం (తెలుగోడు), జనవరి 8 :**
అమరాపురంలో శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో గురువారం ధనుర్మాసపూజలు శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామికి



అర్చకులు శ్రీనిధి బట్టర్ అభిషేకం, పుష్ప అలంకరణ, మహా మంగళహారతి అందజేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి అర్చకులు హరీష్ బట్టర్ అమ్మవారికి అభిషేకం, విశేష పూజలు, పూలతో అలంకరణ వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి ఇచ్చారు. ఆర్యవైశ్య మహిళలు భక్తి గీతాలు, పాటలు ఆలపించారు. పెద్దసంఖ్యలో భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు.



శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ కుటుంబ సభ్యులు





శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవికి పూజలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు. భక్తులకు ప్రసాదం అందజేస్తున్న దృశ్యం

## ఘనంగా దస్తగిరి కట్ట ప్రారంభోత్సవం

### పాల్గొన్న ప్రముఖులు..

**గుత్తి (తెలుగోడు), జనవరి 8 :**
గుత్తి మండల పరిధిలోని జక్కలచెరువు గ్రామంలో జరిగిన దస్తగిరి కట్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ గుత్తి మండల ఇంచార్జ్ గుమ్మలూరు ఈశ్వర్ గురువారం గ్రామాలకు చేరుకుని దస్తగిరి కట్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగానే గుత్తి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు బి మరియు ఆమె భర్త వైఎస్ఆర్సిపి నాయకులు హుస్సేన్ పీరా తమ కుటుంబ సభ్యులతో వెళ్లి దస్తగిరి కట్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దశాబ్దాల కాలం తర్వాత గ్రామంలో దస్తగిరి కట్ట నిర్మించటం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని భవిష్యత్తులో దస్తగిరి కట్ట ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగానూ పుణ్యక్షేత్రంగాను అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నమని కార్యక్రమంలో పాల్గొన్న పలు రాజకీయ పార్టీ నాయకులు పేర్కొన్నారు.





"స్తగిరి కట్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గుత్తి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు బి కుటుంబ సభ్యులు

## ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్-త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. . త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎందుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశి. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ - త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

## మన శంకర్ వరప్రసాద్ గారు నుంచి హుక్‌స్టెప్ సాంగ్




మన శంకర్ వరప్రసాద్ గారు నుంచి హుక్‌స్టెప్ సాంగ్

చిరంజీవి కథానాయకుడి అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. జనవరి 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రంలో 'హుక్ స్టెప్' సాంగ్‌ను విడుదల చేశారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఈ సాంగ్‌ను టెలికాస్ట్ చేయగా, అభిమానులే కాదు, వెంకటేశ్, అనిల్ రావిపూడి కూడా ఈ పాటకు డ్యాన్స్ వేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చిన ఈపాటను బాబా సెహగల్ ఆలపించారు. ఇప్పటివరకూ ఈ చిత్రం నుంచి వచ్చిన పాటల్లో ఇదే హైలైట్ కావడం గమనార్హం. అంతేకాదు, సోషల్‌మీడియాను కూడా ఓ ఊపు ఊపేయడం ఖాయం.

## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అనగనగా ఒక రాజు



ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అనగనగా ఒక రాజు

రాజుగారి పెళ్లి ఏడుతరాలు గుర్తిండిపోతుందంటూ నవ్వులు పూయిస్తున్నారు నవీన్ పొలిశెట్టి. ఆయన ప్రధానపాత్రలో మారి తెరకెక్కించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు' . మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా సందడి చేయనున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. అందులో నవీన్ తన మార్క్ కామెడీతో ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే పలు విజయవంతమైన చిత్రాలు అందించిన నవీన్ ఇప్పుడు అనగనగా ఒకరాజుతో వస్తున్నాడు.

## నేడు థియేటర్లలోకి ది రాజాసాబ్




ప్రభాస్ అభిమానులకు సంక్రాంతి పండగ మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ చేస్తూ వచ్చానని మార్పు కోసమే 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేశానని అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ఇది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషించారు.

సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నేడు సినిమా విడుదల కానుండడంతో థియేటర్ల వద్ద ప్రభాస్ అభిమానుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా 'స్పిరిట్' డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగాతో ప్రభాస్, కథానాయికలు ముచ్చటించారు. సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒక తరహా కథలకు అలవాటు పడిన హీరోలు అంత త్వరగా మార్పును కోరుకోరని, 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేయడానికి కారణం ఏంటని ప్రభాస్‌ను సందీప్ అడిగారు. అందుకు ఆయన స్పందిస్తూ.. 'నా కెరీర్ మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ ఎక్కువగా చేశా. ఒకే జానర్ ఫిల్మ్స్ చేసి బోర్ కొట్టేసింది. ఆ మార్పు కోసమే 15ఏళ్ల కిందట 'డార్లింగ్' చేశా. 'ఇది వర్కవుట్ అయ్యే సినిమా కాద'ని అందరూ అన్నారు. కానీ, బాగా ఆడింది. ఇప్పుడు భారతీయ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయాలి. అందుకే ఇది ప్రయత్నించా. ఇది బామ్మ-మనవడి కథ. ఇందులో బామ్మ భర్త విలన్. అనుకోని పరిస్థితుల్లో ఆ పాడుబడిన మహల్‌కు వెళ్లాల్సి వస్తుంది. అది ఎందుకనేది సినిమా చూడాలి. ఇందులో 'ది రాజాసాబ్'గా నటించేది నేనే. సినిమా ప్రారంభ సమయంలో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. చివరకు 'ది రాజాసాబ్' ఓకే చేశాం'అని ప్రభాస్ చెప్పారు. ఈ సందర్భంగా 'స్పిరిట్' మూవీ పోస్టర్ గురించి చర్చ జరిగింది. 'బాహుబలి' చేసిన ఒక హీరోను ఎలా ప్రజెంట్ చేయాలా? అని చాలా ఆలోచించి ఇప్పుడున్న లుక్‌ను విడుదల చేశాం. ప్రభాస్ చేతిలో ఉన్న గ్లాస్ గురించి సోషల్‌మీడియా బాగానే చర్చ జరిగింది. అది ఒక లీటర్ బాటిల్. ఆయన చేతిలో అది గ్లాస్‌లాగానే కనిపిస్తుంది. ఆ సీన్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. పోస్టర్‌లో ఎక్కువగా తెలుపు మాత్రమే హైలైట్ అయింది. అందుకే మద్యం ఉన్న బాటిల్ అందరి దృష్టిలో పడిందని సందీప్‌రెడ్డి సమాధానం ఇచ్చారు.

## భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో వస్తోన్న రవితేజ




'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అంటూ ఈ సంక్రాంతికి సందడి చేయడానికి రవితేజ సిద్ధమయ్యారు. ఆయన కథానాయకుడిగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందిన ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ కథానాయికలు. జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇద్దరి భామల మధ్య నలిగిపోతోన్న వ్యక్తిగా రవితేజ తన మార్క్ కామెడీతో అలరిస్తున్నారు. ఇటీవల వరుస పరాజయాలతో ఉన్న రవితేజ ఇప్పుడు ఈసినామపై ఆశలు పెట్టుకున్నారు. ఇది విజయవంతం కావాలని కోరుకుంటున్నాడు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.